వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 10, జూన్ 2024 | 16 పేజీలు



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. జిల్లాలో 12సెంటర్లలో నిర్వహించిన పరీక్షలకు బయెమోట్రిక్ ద్వారా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 4412మంది అభ్యర్థులకు గాను 3377మంది అభ్యర్థులు...



# సన్నాల సాగుకే అన్నదాత మొగ్గు

రూ.500ల బోనస్ ప్రకటనతో సాగు పెంచేందుకు సమాయత్తం

లక్ష ఎకరాలకు తగ్గకుండా సాగు చేయడమే లక్ష్యం

విత్తన కొరత కారణంగా ధరలపై ఆందోళన

వ్యవసాయ అధికారులు సహకరించాలని వినతి

*ప్రభాతవార్త, ములుగు,*

ములుగు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు పరిస్థితి మారిపోతోంది. గతంలో పోలిస్తే ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా సన్న రకాల సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. నైరుతీ రుతుపవనాల పలకరింపుతో అన్నదాతలు తొలకరి సాగుకు సమాయత్తమవుతున్నారు. విత్తనాల సమకూర్చుకోవడంతో ఇది వరకంటే భిన్నమైన బాట ఎంచుకుంటున్నారు. దొడ్డు వడ్ల రకాల కన్నా, సన్న రకాల వంగడాలు సేకరించేందుకు ఆరాటపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించడమే ముఖ్య కారణం. దీంతో సన్న రకాల విత్తనాలకు ములుగు జిల్లాలో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.

**-లక్ష ఎకరాలకు తగ్గకుండా సాగు చేయడమే లక్ష్యం**

జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సుమారు 1,20,000వేల ఎకరాలకు పైగా సాగులోకి రానుందని అంచనా. సన్న వడ్లకు రూ.500ల బోనస్ ప్రకటనతో

2లో..



# బీజెపి బీసీ మంత్రం

తెలంగాణలో పట్టుకోసం కసరత్తు

కమలం దలపతిగా ఈటల...?

వాడుతున్న గులాబీ

అయోమయంలో బీఆర్ఎస్ క్యాడర్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంపై బిజెపి అదిష్టానం దృష్టి సారించి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. బీసీ మంత్రాన్ని అమలు పరుస్తున్నట్లుగా తెలుస్తుంది. తెలంగాణలో అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా కమలం పార్టీని విస్తరింప చేయడానికి కమలం ఆదినాయకత్వం వ్యూహాత్వకంగా అడుగులు వేస్తుంది. 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న స్థానాలు బిజెపికి రానప్పటికి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పోటిపడి 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని కమలం పార్టీ క్యాడర్‌లో జోష్ నింపింది. మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 8 గెలుచుకోగా బిజెపి 8, ఎంఐఎం 1 గెలుచుకున్న విషయం విధితమే. కాగా జనాభలో 56 శాతం ఉన్న బీసీలకు పెద్దపీట వేయాలనే లక్ష్యంతో పావులు కదుపుతుంది. అందులో భాగం గానే కేంద్ర మంత్రి వర్గంలో తెలంగాణ రాష్ట్రం నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కి కేంద్రమంత్రి వర్గంలో అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. మరో అడుగులు ముందుకు వేసి తెలంగాణ రాష్ట్ర కమలం దలపతిగా ఇటీవలనే మల్కాజిగిరి నుండి ఎంపీగా గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల రాజేందర్‌కు అధ్యక్ష పదవి కట్టబెట్టనున్నట్లు బిజెపి పార్టీ వర్గాల్లో చర్చ జోరందుకుంది.



# మాంసం అంతా మోసం..!

మార్కెట్‌కు చేరుతున్న నిల్వ మాంసం

యథేచ్ఛగా సాగుతున్న విక్రయాలు

ఆదివారమే భారీగా అమ్మకాలు

ఎగబడుతున్న కొనుగోలుదారులు

కన్నెత్తి చూడని అధికారులు

నిద్దరోతున్న ఫుడ్ సేఫ్టీ

*పరకాల-ప్రభాతవార్త:*

మనం తింటున్నది నాణ్యమైన మాంసమేనా..! పరకాల పట్టణంలో ఆరోగ్యవంతమైన జంతు మాంసాలే

2లో..

అక్షరమే ఆయుధంగా మలిచి నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజా సమస్యలపై సమరం చేస్తూ పత్రిక రంగంలో ప్రభంజనాన్ని సృష్టిస్తున్న తెలుగు జాతీయ దినపత్రిక...
వార్త దినపత్రికకు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త
నర్సంపేట డివిజన్
రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
నర్సంపేట, వరంగల్ జిల్లా

# మాంసం అంతా మోసం..!

మొదటి పేజీ తరువాయి

విక్రయిస్తున్నారా..? మున్సిపల్ అధికారులు పరిశీలించి ముద్ర వేసిన మాంసాన్ని మనం తింటున్నామా..! అని ఎవరైనా అడిగితే లేదనే సమాధానం వస్తోంది. మాంసం విక్రయాల వెనుక మోసం దాగి ఉందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. నాసి రకం, అనారోగ్య జంతువుల మాంసాన్ని మున్సిపాలిటీ అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్టు సమాచారం. ఫ్రిజ్‌ల్లో మిగులున్న చికెన్, మటన్ నిల్వలను మరుసటి రోజు విక్రయిస్తున్నారు. మిగులు చికెన్, మటన్‌ను హోటళ్లకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్కరు చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం గమనార్హం.

**నిఘా కరువు...**

పట్టణంలో మాంసం విక్రయాలపై నిఘా కరువైంది. మున్సిపల్ అధికారులు పట్టించుకోని కారణంగా నాసిరకం, నాణ్యత లోపించిన మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పరకాల పట్టణంలో చికెన్ సెంటర్లు 70, మటన్ విక్రయశాలలు 24 వరకు ఉన్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇటు అధికారికంగా..అటు అనధికారికంగా నిర్వహిస్తోన్న మాంసం విక్రయ కేంద్రాలు నిబంధనలు పాటించడం లేదు. ప్రజారోగ్యంతో చెలగాట మాడుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ మాంసం విక్రయిస్తున్నారు. చేపల విక్రయాల పరిస్థితి ఇదే. మురుగు కాలువలకు అనుకుని, రోడ్ల మీదనే విక్రయాలే చేస్తున్నారు. అపరిశుభ్ర పరిసరాల్లోనే విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఆది, మంగళవారాల్లో అయితే పరిస్థితి మరింత దారుణం. మటన్ రూ.900 నుంచి రూ.1000లకు కిలో విక్రయిస్తున్నారు. మిగులు మాంసాన్ని మరుసటి రోజు ధర తగ్గించి విక్రయిస్తున్నారు. నాసిరకం, వయసు మళ్లిన, అనారోగ్యంగా ఉన్న గొర్రెలు, మేకల నుంచి సేకరించే మాంసాన్ని తక్కువ ధకే హోటళ్లకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

**-మామూళ్ల దందా....**

బయల ప్రాంతాల్లో జంతువుల వధ మున్సిపల్ అధికారులకు మామూళ్ల దందాగా మారింది. మాంసం విక్రయదారులపై చర్యలు తీసుకోవాల్సిన పుర పాలక సంఘం తనిఖీలే చేయడం లేదు. ఎక్కడెక్కడ నిబంధనలకు విరుద్ధంగా జంతువుల వధ జరుగుతుందనే విషయాలు శానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్లకు పక్కాగా తెలుసు. అయినా వీరిలో కొందరు నెల నెల వసూళ్లకు పాల్పడుతూ అక్రమంగా సంపాదిస్తున్నారు. పురపాలక సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రజారోగ్యాన్ని పరిహాసం చేస్తున్నారు.

**-ఎవరికి వారు జాగ్రత్త పడాల్సిందే....**

వ్యవస్థలు నిద్రాణస్థితిలో ఉన్నప్పుడు ఎవరి జారగత్త వారు తీసుకోవడం తప్పదు. అందువల్ల కొనుగోలు చేసేటప్పుడు కాస్తా జాగ్రత్తలు తీసుకుంటే కొంత వరకు అనారోగ్యం నుంచి తప్పించుకోవచ్చు. మాంసాహారం దుర్వాసన వస్తే వండడానికి పనిచేయదని తెలుసుకోవాలి. అలాంటి వాటిని తినడం ప్రాణాంతకం. నిల్వ ఉన్నవి తాజాగా ఉండవు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే కొనకపోవడమే మంచిది.

# సన్నాల సాగుకే అన్నదాత మొగ్గు

మొదటి పేజీ తరువాయి

సన్న వడ్లను లక్ష ఎకరాలలో పండిస్తారని అంచనాలు ఉన్నాయి. రామప్ప, లక్నవరం సరస్సులు కింద సన్నాల సాగు పెరిగే అవకాశం ఉంది. చలకా నేలలు, సౌదు నేలలో అత్యధికంగా దొడ్డు రకాలు సాగును రైతులు ఎంచుకునేవారు. దొడ్డు వంగడాలకు దోమపోటు రాదు. ఈదురుగాలులు, వడగండ్లకు గింజ అంతగా రాలదనే ధైర్యంతో ఏజెన్సీ ప్రాంతంలో రైతులు సంప్రదాయ సాగునే నమ్ముకునే వారు. భారీ వర్షాలప్పుడు కూడా పొలంలో ఉన్న వరి పంటపై ఉన్న దొడ్డు వడ్ల గింజలు త్వరగా మొలకరావు. ఈ కారణం చేత పంట దిగుబడిలో పెద్దగా నష్టం రాదు. పెద్దగా లాభం కూడా రాదు. పైగా సన్నాల కంటే దిగుబడి కాసతన ఎక్కువ, పెట్టుబడి కస్తా తక్కువ. 10 రోజుల ముందే కోతకు వస్తుందనే ధీమాతో ఇప్పటి వరకు కూడా దొడ్డు వడ్ల సాగుకే సన్నా, చిన్నకారు రైతులు ఆధిక ప్రాధాన్యం ఇచ్చేవారు.

**-విత్తన కొరత కారణంగా ధరలపై ఆందోళన**

జిల్లాలో దశాబ్దాల తరబడి ఎంటీయూ -1010, ఐఆర్ -64 రకం, స్వర్ణ, కొన్ని సంకర రకాల వంగడాలదే హవా నడుస్తోంది. మారు తేరు మధ్యస్థ వరి రకాలు కూడా ఇక్కడ సాగు చేస్తుంటారు. కానీ సర్కారు సన్నాలకు అదనంగా రూ.500ల బోనస్ ఇస్తామనే ప్రకటన సాగుదారుల్లో ఆశలు రేకెత్తించి సన్న వడ్ల సాగుకు మొగ్గు చూపేలా చేసింది. దీనితో రైతులలో సన్న వడ్ల విత్తనాలకు డిమాండ్ ఏర్పడింది. విత్తనం కొనుగోలు ఆలస్యం అయితే విత్తనాలు దొరుకుతాయో ... లేదో అనే ఆందోళనలో అన్నదాతలు ఉన్నారు. అంతేకాకుండా సన్న వడ్ల విత్తన కొరత ఊపించి అధిక రేటుకు అమ్మే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైతులు మదన పడుతున్నారు.

-వ్యవసాయ అధికారులు సహకరించాలని వినతి

గిరిజన రైతులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో సన్నరకాల వడ్లు సాగు చేసి సరి అయిన దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయిన సందర్భాలు లెక్కలేనన్ని ఉన్నాయి. సన్న వడ్లు సాగుకు వాతావరణం అనుకూలంగా ఉండి, సమయానుకూలంగా ఎరువులు, పురుగు మందులుపిచికారి చేస్తేనే పంట అనుకున్న రీతిలో దిగుబడి వస్తుంది. తాడువాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మంగపేట మండలాలలో చిన్న కమతలతో కూడిన గిరిజన రైతులు ఎక్కువగా ఉన్నారు. వీరికి సరైన సమయంలో సన్నవడ్లు సాగుకు సంబంధించిన సలహాలు, సూచనలను వ్యవసాయ శాఖ అధికారులు ఇవ్వకపోవడమే కారణమనే ఘాటు వ్యాఖ్యలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. రూ.500ల బోనస్ ప్రకటనతో పెరుగుతున్న ఏజెన్సీ ప్రాంతంలో పెరగనున్న సన్నాల సాగుకు వ్యవసాయ శాఖ తమ కార్యాలయాలలో కుర్చీలకే పరిమితం కాకుండా పంట పొలాల్లో నిత్యం సందర్శిస్తూ రైతులకు మెరుగైన సలహాలు, సూచనలు ఇస్తే రూ.500ల బోనస్ డబ్బులతో రైతు ఇంట పంట పండినట్లే ....

**-సన్నవడ్ల విత్తన కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తాం**

**-వి.విజయ్‌చంద్ర, ములుగు జిల్లా వ్యవసాయాధికారి**



వర్షాలు ఆశాజనకంగా ఉంటాయనే సమాచారంతో వరి విస్తృతంగా సాగు చేసే వీలుంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 1లక్ష 12వేల ఎకరాలకు పైగా వరి సాగుకు వస్తుందని అంచనా. సన్న వడ్లు వరి రకాల సాగుకు రైతులు సుముఖత చూపుతున్నారు. ఇప్పటి వరకు 8వేల క్వింటాల వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాం. ఇంకా 20 క్వింటాళ్ళకు పైగా విత్తనాలు అందుబాటులోకి వస్తాయి. జూలై మూడవ వారం వరకు కూడా ఈ ప్రాంతంలో నార్లు పోస్తారు. అప్పటి వరకు కూడా ఎటువంటి విత్తనా కొరత లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం.

## నూతన బ్రిడ్జీ పనులను త్వరిత గతిన పూర్తి చేయిస్తా : ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త*

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రుద్రవెల్లి బ్రిడ్జీ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడి అన్నారు. ర ద్రవెల్లి గ్రామంలోని బ్రిడ్జీ పనులు, పాత బ్రిడ్జీను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జీ నిర్మాణం చేపట్టడంలో పూర్తి నిర్లక్ష్యం వహించారని, త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వెంకిర్యాల గ్రామంలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి తదితరులున్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ మల్లన్నకు ఘన సన్మానము

*బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త*

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను ఆదివారం బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, నాయకులు కాసుల మహేష్‌గౌడ్, పంజాల ప్రవీణ్‌గౌడ్, ఉప్పలంచి రమేష్, లాలయ్య, ప్రసాద్ తదితరులున్నారు.



## బ్యాంక్‌లోను ఇప్పిస్తామని రైతులను బురిడి కొట్టించిన కేటుగాడు

### -లక్షల్లో వసూలు..

### రైతుల పట్టాపాస్‌పుస్తకాలు తీసుకొని పరార్

### -లబోదిబో మంటున్న రైతులు

*బయ్యారం, జూన్9, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన ఓ యువకుడు కష్టపడకుండా రైతుల నిరక్ష్యరాస్యతను ఆసరాగా చేసుకొని వారికి బ్యాంకుల్లో క్రాప్‌లోన్లు, ముద్రా లోన్లు ఇప్పిస్తానని నమ్మబలికి జిల్లాలోని పలు మండలాల్లోని రైతులను నమ్మించి పలువురి కిరాణా షాపుల యజమానుల నుండి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.50వేల నుండి లక్ష వరకు వసూలు చేశాడు. రైతుల నుండి వ్యవసాయ భూముల పట్టాపాస్‌పుస్తకాలు తీసుకొని సదరు కేటుగాడు బ్యాంకు లోను ఇప్పించకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. మండలకేంద్రంతో పాటు బాలాజిపేట, గౌరారం, జిల్లాలోని మొండికుంట గ్రామాల్లో పలువురి రైతుల వద్ద పెద్దఎత్తున నగదు, భూమి పట్టాలు తీసుకొని ఉడాయించినట్లు సమాచారం. సదరు వ్యక్తి కోసం రైతులు వెతుకులాట ప్రారంభించినట్లు సమాచారం.

## ఓవర్‌లోడ్ ఇసుక లారీలు సీజ్

### 10టన్నులకు పైగా ఓవర్‌లోడ్

### 8లారీలను సీజ్ చేసిన మంగపేట ఎస్ఐ

### ఓవర్‌లోడ్ లారీలపై కేసులు ఎస్ఐ హెచ్చరిక

*మంగపేట జూన్9, ప్రభాతవార్త*



మంగపేట మండలం నుండి ఓవర్ లోడ్‌తో వెళ్ళుతున్న 8ఇసుక లారీలను ఆదివారం తనిఖీలు చేసి వాటిని మంగపేట ఎస్ఐ రవికుమార్ సీజ్ చేసినట్లు తెలిపారు. ఓవర్‌లోడ్‌తో ఇసుక లారీలు కనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఇసుక లారీ యజమానులను, డ్రైవర్‌లను హెచ్చరించారు. మంగపేట మండలంలో ఇసుక క్వారీలు ఎక్కువగా ఉండటంతో రోడ్డు పైనే ఇసుక లారీలను ఆపి ప్రమాధాలకు కారనమవుతున్న ఇసుక లారీలపై పోలీసులు లాఠీ జులిపిస్తున్నారు. ప్రత్యేక స్థలంలో పార్కింగ్ చేయాలని చెప్తున్నా పట్టించు కోవడం లేదని దీనితో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మంగపేట మండలం ను ండే కాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కూడా ఓవర్‌లోడ్‌తో ఇసుక లారీలు పెద్ద ఎత్తున మంగపేట మండలం నుండే వెళ్ళుతున్నాయి వాహన దారులకు పట్టపగలే ఇసుక లారీలతో చుక్కలు కనిపిస్తున్నాయి. అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి ఇసుక లారీల సమస్యను తీసుకెళ్ళడంతో అధికారుల ఆదేశాల మేరకు మంగపేట మీదుగా ఓవర్‌లోడ్‌తో వెళ్ళుతున్న ఇసుక లారీలను తనిఖీ చేసి ఒక్కో లారీలో సుమారు 10టన్నులు ఇసుక అధనంగా ఉండటంతో 8లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. అదే విధంగా ఇసుక కాంట్రాక్టర్‌లను, లారీ యజమానులను, లారీ డ్రైవర్‌లను ఎస్ఐ హెచ్చరించారు.

## రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల వైస్ ప్రసిడెంట్ పల్లె అనిల్

**దేవరకొండ, జూన్ 09, ప్రభాతవార్త:** జూన్ నెలలో రైతులు పెట్టుబడి సాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి రూ. 15వేలు ఇచ్చి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని పల్లె అనిల్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు డబ్బులు రైతులకు మే, జూన్ నెలలోనే అకౌంట్‌లో పడేవి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగా రైతు భరోసా పథకానికి నియమ నిబంధనలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం చాలా దరదృష్టకరమన్నాడు. అలాగే ఆగస్టులోపు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా బీరన్న గుడి వార్షికోత్సవ వేడుక

గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త





పట్టణంలోని గొల్లగూడెం ఆవాస ప్రాంతంలో ఆదివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆ గ్రామంలో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన బీరన్నగుడిలో దేవతల విగ్రహ ప్రతిష్ట వేడుకలు నిర్వహించగా ఇది జరిగి యేడాది పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. దీంతో గొల్లగూడెం ప్రాంతంలో ఆదివారం పండుగ వాతావరణం చోటు చేసుకుంది. వార్షికోత్సవ వేడుకలో భాగంగా ఆదివారం ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ వేడుకల పరంపరలో తొలుత సామూహిక అష్టలక్ష్మీపూజ, కుంకుమ పూజ, బీరన్న దేవుడికి అభిషేకాలు నిర్వహించారు. చివరగా భక్తి ప్రపత్తుల మధ్య బీరన్న దేవుడికి గ్రామం పక్షాన పెద్దబోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ పి.ప్రావీణ్య

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



వరంగల్ నగరం హంటర్ రోడ్‌లోని గ్రీన్ వుడ్ పాఠశాల, ఫాథర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీజీపీఎస్సి ఆధ్వరనంయలో జరుగుతున్న గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశలించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరును, పరీక్ష కేంద్రంలోని సీసీటీవీల పనితీరును చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని ఇన్విజిరేటర్లకు సూచించారు. 144 సెక్షన్ అమలును, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బదిలీలు, పదోన్నతుల్లో అన్ని ఖాళీలు చూపించాలి

## -డిఈఓకు టీఎస్ యుటిఎఫన వినతిపత్రం

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్ రాజు, పెండెం రాజు అన్నారు. ఆదివారం వారు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హైకి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో తప్పుడు వైద్య ధ్రువీకరణ పత్రాలు, స్పోస్ కేటగిరి పత్రాలు సమరినఊపంచిన వారిని తొలగించి తగు చర్యలు తీసుకోవాలని, జూన్ 1 వరకు ఉన్న ఖాళీలన్ని, బదిలీలు, పదోన్నతులకు చూపించాలని, సీనియారిటీ జాబితాలలో తప్పులు సవరించి పారదర్శకంగా సీనియారిటీ జాబితాలు రూపొందించాలని, ఈ సందర్భండా డిఈఓకి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు పల్లె శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# గ్రూప్ I పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 పరీక్ష ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించచారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందబోస్తు ఏర్పాట్ల పోలీస్ కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన కనీస వసతులపై సీపీ ఆరా తీశారు. పరీక్ష నిర్వహనకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ఐఐటి అడ్వాన్స్- 2024 ఫలితాలలో శివాని ప్రభంజనం

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



ఆదివారం ప్రకటించిన ఐఐటీ అడ్వాన్స్-2024 ఫలితాలలో హనుమకొండలోని శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచి అత్యద్భుతమైన ర్యాంకులు సాధించారని శివాని విద్యాసంస్థల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి అన్నారు. ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో మా విద్యార్థులు పృధ్వీరాజ్ 105, బి.బన్నీ 286, బి.తామన్ 483, ఎం.కిషోర్ 1054, డి.అఖిల్ 1225, బి.నోయల్ 1341, బి.అశోక్ 1671 ర్యాంకులు సాధించి అత్యుత్తమమైన ప్రతిభ కనపరిచారని వారిని అభినందించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పి.స్వామి, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్.రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్ రెడ్డిలు అభినందించారు. ఇంతటి విజయాన్ని సాధించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కేయు విద్యార్థుల పొట్టకొడుతున్న యూనివర్సిటీ అధికారులు

## -సమస్యలను పట్టించుకొని హాస్టల్స్ డైరెక్టర్ తక్షణమే రాజీనామా చేయాలి

## -యూనివర్సిటీకి రెగ్యులర్ విసిని నియమించాలి

## -హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెట్టకుండా వారి పొట్ట కొడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ ఆరోపించారు. ఆదివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ కామన్ మెస్‌లో విద్యార్థులందరూ పూర్తిగా భోజనం చేయకముందే 1:15 నిమిషాలకే అన్నం కూరలు అయిపోయాయని అన్నారు. అలాగే ఆదివారం కావడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం చికెన్ పెట్టాలని కానీ పెట్టలేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యతలేని కుళ్ళిపోయిన కోడి గుడ్లను ఇస్తున్నారని, అలాగే పచ్చి అరటిపండ్లను ఇస్తున్నారన్నారు. యూనివర్సిటీలో దాదాపు 10,15 రోజుల నుండి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే మెనూ కూడా పాటించడం లేదన్నారు. ఈ విషయంపై వారం రోజుల క్రితం రిజిస్టర్‌కి హాస్టల్స్ డైరెక్టర్‌కి చెప్పడం జరిగిందన్నారు. అయిన వారు ఎలాంటి సమస్యలను కూడా పట్టించుకోవడం లేదన్నారు. అందుబాటులో ఉండడం లేదన్నారు. ఫోన్ చేస్తే కూడా సమస్యలపై మాట్లాడితే విద్యార్థులనే దూషిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మాత్రం మెస్ బిల్లులు పెంచుతూ కరెక్ట్‌గా వేస్తున్నారు. కానీ వారికి నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. కేర్ టేకలర్ కూడా సరిగా పట్టించుకోవడం లేదన్నారు. పూర్తిగా విద్యార్థులకు నాణ్యతలేని భోజనాన్ని కూరలను వడ్డిస్తున్నారు అన్నారు. అన్నం త్వరగా అయిపోవడం వలన దాదాపు 100 మంది విద్యార్థులు తినకుండానే వెనితిరిగి వెళ్లిపోయారన్నారు. ఈ సమస్యలకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. లేదంటే యూనివర్సిటీలో పరిపాలన భవనాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ ప్రదీప్, అజయ్ సందీప్, మంగీలాల్, శ్రీకాంత్, అవినాష్, వినయ్, రత్నాకర్, సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా ఎక్స్‌రే మిషన్

**-ఎక్స్‌రే ఫిలిం లేదుంటూ సిబ్బంది సమాధానం**

**-లక్షల రూపాయల మిషిని, వేల రూపాయల జీతంతో టెక్నీషియన్**



*మల్హర్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది... అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్ల శని మారింది. వివరాల్లోకెళ్తే మండల కేంద్రమైన తాడిచర్లలో స్థానిక బొగ్గు గనులను నిర్వహించే ఏఎమ్ఆర్ సంస్థ ఆసుపత్రి నిర్వహిస్తామని 24 గంటల వైద్య సదుపాయం జిల్లా వైద్యాధికారికి తెలిపారు. దానికి అనుగుణంగా ఆసుపత్రి బిల్లింగ్ ఆనుకొని కొంత నిర్మాణం చేపట్టారు మరియు కాంట్రాక్ట్ బేసిక్ పద్దతి ప్రకారం సిబ్బందిని నియమించుకున్నారు. అది మూడు నల్ల ముచ్చటగానే సాగింది. ప్రస్తుతం ఆసుపత్రిలో లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ఎక్స రే యంత్రం నిరుపయోగంగా పడి ఉంది.దీనికి సిబ్బంది చెప్పే కారణం చాల వింతగా అనిపిస్తుంది. ఎక్స్రే మిషన్ బాగానే ఉంది గాని అందులో వాడే ఫిలిం లేదు అని రోగులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. లక్షల రూపాయల మిషన్ ఉండి, వేల రూపాయల జీతం తీసుకునే టెక్నీషియన్ ఉండి ఆపద వస్తే గారేపల్లి లేదా మంథనికి వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎక్స్రే మిషన్ కి కావలసిన ఫిలిం సరఫరా చేయవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల

**-2003-04 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**-చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకొని భావోద్వేగానికి లోనైనా స్నేహితులు**

*మల్హర్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 2003-04 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలను, తమకు చదువు నేర్పిన గురువులను కలుసుకొని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఎలాంటి బరువు బాధ్యతలు లేని నాటి సంతోషకరమైన స్కూల్ రోజులను తలుచుకొని సంబరపడ్డారు. 20 సంవత్సరాల తర్వాత ఎవరు జీవితంలో ఎలా స్థిరపడ్డారు అన్న అంశాలు చర్చించుకొని ఆశ్చర్యానికి, ఆనందానికి లోనయ్యారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో, పూల బొకేలతో సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో తమ వయస్సు మరచి చిన్నపిల్లలు అయిపోయారు. ఈ దృశ్యం చూపరులకు కనువిందు చేసింది. ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుండి నడిపించిన తమ సహచర మిత్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమాచార్యులు, మల్కా భాస్కరరావు, బాబురావు, మధుసూదన్ రావు, ఏకాంబరం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం

*కోరుట్ల, ప్రభాతవార్త*



తెలంగాణ భారతీయ జనతా పార్టీ తెలంగాణలో 8పార్లమెంట్ సీట్లకు భారీ మెజార్టీతో గెలువడం పట్ల పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కృషితోనే తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 8ఎంపీ సీట్లు సాధించిందన్నారు. ఇందూర్ పార్లమెంట్ డైనమిక్ లీడర్ ధర్మపురి అరవింద్ గెలుపొందిన సందర్భంగా కార్యకర్తల పక్షాన అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు బింగి వెంకటేష్, సుదవేని మహేష్, నవీన్, ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు వ్యక్తులు మృతి**

*భూపాలపల్లి రూరల్, జూన్ 9, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ముగ్గురు కమలాపూర్ గ్రామానికి చెందిన వారు. వివరాల్లోకి వెలితే..మేడారం నుండి అతివేగంగా వస్తున్న ఇన్నోవా కారు(టిఎస్25సి9999)అనే నెంబర్ గల వాహనం కమలాపూర్ గ్రామసమీపాన ద్విచక్ర వాహనంపై వెల్తున్న వారిని ఢీ కొట్టింది. ఇన్నోవా కరు భూపాలపల్లికి చెందిన వారిగా గుర్తించారు. మరణించిన వ్యక్తులు ఒకరు రేగళ్ల నరేష్(30) కమలాపూరంలో ఆర్ఎంపి వైద్యునిగా పని చేస్తారు. ప్రమోద్(25)ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మరో వ్యక్తి సిద్ధు(26) మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు.

## చిట్యాల లో బిజెపి సంబరాలు

*చిట్యాల, జూన్ 9, ప్రభాతవార్త*

దేశంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం రాత్రి మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ ప్రధానమంత్రి సారథ్యంలో హ్యాట్రిక్ విజయం సాధించడం హర్షణీయమని పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని అన్నారు. కేంద్ర మంత్రివర్గంలో దక్షిణాదికి అధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్రంలో మంత్రి పదవులు ఇవ్వడంపై అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు గుండ సురేష్, పంచిక మహేష్ గజనాల రవీందర్, రాయిని శ్రీనివాస్, మైదం శ్రీకాంత్, గుండ మణికుమార్, కేంసారపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి మండలవాసికి ఆహ్వానం

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*



భారత ప్రధానిగా ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని మొండికుంట వాస్తవ్యులు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం అందింది.ఆయనతో పాటు బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం న్యూఢిల్లీ చేరుకున్నారు.

## దేవమణికి దక్కిన గోవా ఐకాన్ ఇంటర్నేషనల్ అవార్డు

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*




చదువు రానప్పటికీ తనకున్న పట్టుదలతో భక్తి గీతాలతోపాటు సినీ గీతాలను ఆలపిస్తూ,సమాజ సేవలందిస్తూ గుర్తింపుపొందిన మల్లెల మడుగు నివాసి తాళ్ళూరి దేవమణికి ఆదివారం గోవా ఐకాన్ ఇంటర్నేషన్ అవార్డు అందజేశారు.ఇప్పటికే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలో షిప్ అందుకున్న ఆమె గోవా అవార్డు పట్ల సంతోషం వ్యక్తం చేసింది.

## గూడ్స్‌రైలు ఢీకొని వ్యక్తి మృతి

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*



ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం గొందిగూడెం పంచాయతీలో చోటుచేసుకుంది. స్థానికులు ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం గొందిగూడెం గ్రామానికిచెందిన సోడె సీతారాములు(55)శనివారం సాయంత్రం రైల్వేట్రాక్ ప్రక్కన మేకలు మేపుతుండగా మణుగూరు నుండి కొత్తగూడెంవైపు వెళ్ళే గూడ్స్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలుకాగా బాధితుడిని వెంటనే మణుగూరు ఏరియా హాస్పిటల్‌కు తరలించి అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతిచెందాడని తెలిపారు.

## బీసీ వసతిగృహంలో చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*

అశ్వాపురంలోని బీసీ వసతిగృహంలో చేరుటకు 3వ తరగతినుండి 10వ తరగతి వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని హాస్టల్ వార్డెన్ నర్సింహారావు తెలిపారు.హాస్టల్‌లో చేరిన విద్యార్థులకు నాలుగు జతల యూనిఫామ్‌లు ప్లేటు గ్లాసు ఉచిత పుస్తకాలు ఇంటిని మరపించే వసతులు కల్పించినట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్‌కార్డు కుల ఆదాయ ధృవీకరణపత్రాలతో నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నేరుగా హస్టల్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ వన్ ప్రిలీమనరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ఆదివారం గ్రూప్ వన్ ప్రిలిమినరి పరీక్షలు నిర్వహిస్తున్న అరుణోదయ డిగ్రీ కాలేజీ, కాకతీయ మహిళా కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డెపల్లిలను సందర్శించి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లోని అధికారులతో మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షకు 22,665 మంది అభయర్థులకు గాను 17,834 ఉంటే 78.69 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు తెలిపారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు**

**వుట్కూరి ప్రణీత్‌గౌడ్, బాషబోయిన సంతోష్**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వ సమగ్ర విచారణ జరపించాలని, మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది. దాదాపు దేశవ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా కూడా వారి మాటని పెడచెవిన పెట్టి. నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభ గల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై పేపర్ లీకేజీలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని వూట్కూరి ప్రణీత్‌గౌడ్, బాషబోయిన సంతోష్‌లు డిమాండ్ చేశారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

పరకాల, జూన్ 9, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ దేశంలో విజయం సాధించి ముచ్చటగా మూడవసారి నరేంద్రమోడి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి పపట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో బిజెపి శ్రేణులు టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి మాట్లాడుతూ దేశ ప్రజలకు సేవ చేసేందుకు బిజెపి, ఎన్డీయే కట్టుబడి ఉన్నాయన్నారు. అవినీతి రహిత భారతదేశాన్ని అభివృద్ధి చేసేందుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. ఇండియా కూటమి కుట్రలను, అబద్దాలను తిప్పకొడుతూ నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిని చేసేందుకు ప్రజలు ఎన్డీఏకు స్పష్టమైన ఆదేశం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాచం గురు ప్రసాద్, దేవనూర్ మేఘనాథ్, మేకల రాజవీరు, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, మారేడుగొండ భాస్కరచారి, బాసాని సోమరాజు, పిట్ట వీరస్వామి, జంగేటి సారంగపాణి, నాగెల్లి రంజిత్, గోనెల నరసింహ, పిట్ట కిషోర్, మంతెన సంతోష్, బండి రవి, దగ్గు రవీందర్‌రావు, రాజ్‌పురోహిత్ సూర్య, వెనిశెట్టి రాజేష్, రఘుపతిగౌడ్, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో బిజెపి విజయోత్సవ సంబురాలు

ప్రభాతవార్త-బాలసముద్రం:



మూడోవసారి భారత దేశ ప్రధానిగా నరేంద్రమోడి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆదివారం హనుమకొండ చౌరస్తాలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణి చేసి విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోది నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో బిజెపి అనూహ్యంగా పుంజుకొని ఎనిమిది స్థానాల్లో విసయం సాధించడం గర్వంగా ఉందన్నారు. బిజెపి పార్టీ ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థగా ప్రజల ముందుకు రావడం జరిగిందని ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. వారి కంచుకోటలు కూడా కుప్పకూలిపోయాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందనే విషయం ఈ ఎన్నికల ఫలితాలతో నిరూపితమైందన్నారు. బిజెపి మద్దతుగా నిలిచి 8 సీట్లలో తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. తమ పార్టీ విజయం కోసం కృషి చేసిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యాలయ బేరర్లు, డి.అమర్నాథ్‌రెడ్డి, జువ్వాడి నరసింగరావు, తోపుచెర్ల అర్చన, తీగల భరత్‌గౌడ్, బెజ్జంకి పూర్ణచారి, చాంద్‌పాషా, జిల్లా నాయకులు చందుపట్ల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, గై సారంగపాణి, అరణ్యరెడ్డి, వెంకటేష్, శ్రావణ్‌యాదవ్, నర్మెట్ట శ్రీనివాస్, గుండ్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కల్లూరి కళ్యాణ్, ఓంప్రకాష్, సాధి, సంపత్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీకాంత్, మధుచంద్ర, కస్తూరి రవీన్, రామకృష్ణ, ప్రసాద్, భగవాన్, కళ్యాణ్, మహిళా నాయకులు కవిత, తుసలి, సులోచన ఉషారెడ్డి, వాణి, పద్మజ, రాఖీ, కొలరియా జరీనా, పుష్ప, ఉష, రజినీ, యువమోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 16న ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా సభ

**- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :

ఈ నెల 16న ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా మహాసభను నిర్వహించనున్నట్లు ఈ మహాసభలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ హక్కుల పరిరక్షణ కోసం, మెరుగైన జీవనం కోసం కార్మికవర్గం పోరాడవలసిన పరిస్థితి ఉందన్నారు. బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం కోసం మహాసభలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ నెల 16న మణుగూరు ఏరియా మహాసభ నిర్వహిస్తున్నట్లు ఏరియా కార్మికవర్గం అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మల్బూర్, అశోక్, జానయ్య, సంజీవరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ, నర్సింహారావు, త్రిమూర్తులు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.






## పాడి కౌశిక్ దిష్టిబొమ్మ దగ్ధం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



హుజు రాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఊస కో ం ఏ ల ప్ర కా ష్ ఆధ్వరనంయలో దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం నాయకులు మట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, చిదురాల స్వరూప, గజ్జల రమేష్, మడిపల్లి సదానందం, మోమన్, తాల్లపల్లి సదానందం, వాసుదేవ రెడ్డి, గట్టు ప్రభాకర్, తకిల్ పాషా, గజ్జల సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బండి మంత్రి పదవిపై బీజేపీ సంబరాలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ప్రకటించడంతో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఆదివారం మండల బీజేపీ అధ్యక్షుడు పృధ్వీరాజు గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు బాణాసంచి పేల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బీజేపీ కార్యదర్శి మాచర్ల కుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ కేంద్ర అధిష్టానం తెలంగాణకు రెండు మంత్రి పదవులు బండి సంజయ్‌తో పాటు కిషన్ రెడ్డికి ప్రకటించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ఊస కొయిల కిషన్, అయితే మొన్న, అయితే సాయి తేజ, గండు సారయ్య, మహిళా మోర్చా నాయకురాలు అంబీర్, కవిత, పులుగు కరుణాకర్ రెడ్డి, బొల్లంపల్లి శ్యామ్, దొంగల వేణు, దొంగల రాణా, ప్రతాప్, బైరి సదానందం, ఎదులలాపురం ఐలయ్య, అలుగు భాస్కర్, గుడికందుల లక్ష్మణ్ తదితర కార్యకర్తల పాల్గొన్నారు.

## పాత్రికేయులకు మార్గదర్శకుడు రామోజీ

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జానా రమేష్**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకు పాత్రికేయులు అశ్రునివాళ్లు అర్పించారు. ఆదివారం రామోజీరావుకు అశ్రునివాళ్లు అర్పించిన అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జానా రమేష్ మాట్లాడుతూ.. పాత్రికేయ ప్రపంచానికి రామోజీరావు మార్గదర్శకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచర్ల కుమార్, ఊస కోయిల కిషన్, బొల్లంపల్లి శ్యామ్, సిపిఐ నాయకులు ఆదరి శీను, బీఆర్ఎసన నాయకులు లాజరస్, కాంగ్రెస్ నాయకులు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, మాడుగుల వీరస్వామి, ల్యాబ్ ఎంకన్న, బాబన్న, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిపై చర్య తీసుకోవాలి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో పొన్నం యువసేన మండల అధ్యక్షుడు తంగేళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ.. పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వాక్యాలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మాట్లాడడం సరైన పద్ధతి కాదని, చిన్నపిల్లల విధానాన్ని మాని ప్రజా సేవే చేసే విధానానిన కాంగ్రెస్ కార్యకర్తలను చూసి నేర్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమని ఈ సందర్భంగా హెచ్చరించారు. భార్య పిల్లలను అడ్డుపెట్టుకొని గెలిసే స్థాయి లేదని, పొన్నం ప్రభాకర్‌కు నీకు చాలా తేడా ఉందని, రాబొయే రోజుల్లో డిపాజిట్ కూడా రాదని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు, తంగళ్ళపల్లి రమేష్ తెలిపారు.

# ములుగులో సంద బాబు యాది సభ

ఉత్తమ రచయిత, జర్నలిస్టు సంద బాబు
నిస్వార్థ సమాజసేవకుడు, సామాజిక రచయిత
మహర్షి కళాశాలల అధినేత తమ్మ పిచ్చి రెడ్డి
ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ఎం. బిక్షపతి గౌడ్
ఎన్‌హెచ్ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య



*ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :* ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక రచయితల సంఘం, ఉత్తమ జర్నలిస్టు సంద బాబు యాది సభ ఆదివారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో జరిగింది. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, సందబాబు తండ్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహర్షి కళాశాలల అధినేత తమ్మ పిచ్చిరెడ్డి, ఎన్‌హెచ్ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంద బాబు సమాజ మార్పు కోసం ఎంతగానో కృషి చేశాడని, ఉత్తమ రచయితగా, ఉత్తమ జర్నలిస్టుగా పేరు తెచ్చుకున్నాడని ఆయన తెలిపారు. రేల విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సంద బాబు నా శిష్యుడని తాను నారాయణ పూర్‌లో ప్రైవేటు పాఠశాల నడిపినప్పుడు చురుకైన విద్యార్థిగా, నిజాయితీ పరుడిగా ఉండే వాడని ఆయన పేర్కొన్నారు. వితంతువులకు, ఒంటరి మహిళలకు, అనాథ పిల్లలకు ఎంతో సేవ చేశాడని ఆయన అన్నారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పుస్తకాలు రాశాడని, కవిగా, రచయిగా పేరొందిన మహోన్నత వ్యక్తి అని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో గాని, నారాయణ పూర్‌లో గాని సంద బాబు విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. నిత్యం పేద ప్రజల కోసం పరితపించే ఆయన మాతా పితా వెల్ఫేర్ సొసైటీ ని స్థాపించాడని బిక్షపతి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య, దుర్గం సూరయ్య, రాయబారపు రమేష్, రామగిరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పింగిలి నాగరాజు, కాసుల రవి కుమార్, గద్దం లక్ష్మయ్య, పిల్లల మర్రి శివ, కొండ్ల శివ, ఆశాయూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, యాట విజయ, సంద బాబు కుటుంబ సభ్యులు రమేష్, సదానందం, చంద్రమౌళి, వజ్ర, రజిత, మమత, తదితరులు పాల్గొన్నారు.

# వెల్తుర్లపల్లి క్రాస్‌లో బొడ్రాయి వార్షికోత్సవ పూజలు



**వెంకటాపూర్, జూన్ 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభోవేవతంగా జరిగింది. ఈ బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం పూజల్లో గ్రామస్తులు ఉదయం నుంచి పూజా కార్యక్రమాలకు అధిక సంఖ్యల్లో హాజరై పూజలు నిర్వహించారు. పూజారులు గోవర్ధన వెంకటాచార్యులు, గోవర్ధన యుగెందరాచార్యులు, గోవర్ధన సాయి కుమారచార్యులు, బొడ్రాయి భూలక్ష్మీకి, మహాలక్ష్మీకి, పోచమ్మ తల్లి, పోతరాజులకు పూజాకార్యక్రమాలు జరిపించారు. అమ్మవార్లకు అభిషేకం, గణపతి పూజ, హోమాలు, కుంకుమార్చనలు అయ్యగార్లు వేద మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు, పురుషులు, నూతన వస్త్రాలు ధరించి తమ పిల్లా పాపలతో కలిసి వచ్చి కొబ్బరి కాయలు కొట్టి, పసుపు కుంకుమలు సమర్పించి పూజా కార్యక్రమాలు జరిపారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు ఆశాడపు దేవేందర్ బొడ్రాయికి బోనం, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మట్ట వాసుదేవ రెడ్డి, ఆశాడపు మొగిలి, పెద్దపల్లి పురిపూర్ణాచారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు


ఎంపీపీఎస్ వెంకటాపూర్ పాఠశాల
ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం



**వెంకటాపూర్, జూన్ 9, ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలలు వద్దని, ప్రభుత్వ పాఠశాలలే ముద్దని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం అన్నారు. గత నాలుగు రోజులుగా వెంకటాపూర్ గ్రామంలో ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ, వెలమ వాడ, పోషమ్మ వీధిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ఓదెల వేణు గోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్యలు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా సిఎం బ్రేక్ ఫాస్ట్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు అందజేస్తారని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేస్తారని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వారు కోరారు.

## నందినికి నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు

*వెంకటాపూర్, జూన్ 9, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇటీవల మరణించి విద్యార్థినీ మడిపోజు నందిని దశదిన కర్మ ఆదివారం జరిగింది. వెంకటాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ ప్రముఖులు దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి తండ్రి మడిపోజు రాజు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ బానోతు భాస్కర్, బిఆర్ఎస్ మండల నాయకులు తండ రమేష్, డీసీసీబి డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు, బిఆర్ఎస్ నాయకులు కాసాని శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు బండ్ల రాజయ్య, మడిపోజు మహేష్, చిర్ర వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ సమ్మయ్య, మత్స్యకార్మిక సంఘం మాజీ అధ్యక్షులు ఎద్దు మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## శ్రీహేమాచలుడి క్షేత్రంలో జిల్లా అధ్యక్షుడి పూజలు

కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**మంగపేట జూన్09, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ములుగు జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు కుటుంబ సమేతంగా ఆదివారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం పూజారులు స్వాగతం పలికారు.మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహ స్వామిని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండితుల వద్ద వేదాశీర్వాదం తీసుకున్నారు. పూజారులు ఆలయ చరిత్రను వివరించారు, పవిత్ర గంగాజలం చింతామణి విశిష్టతను వివరించారు. అదే విధంగా గుట్టపై లక్ష్మీనృసింహ స్వామి ఏవిధంగా వెలిశారు అన్న దానిని వారికి వివరించారు. అనంతరం లక్ష్మీనృసింహ స్వామి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాధాలు అందించారు. గుట్ట కింద ఉన్న దైత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కాకులమర్రి ప్రదీప్‌రావు, మల్లూరు దేవస్థానం చైర్మన్ నూతల కంటి ముకుంధం, నాయకులు పూజారి శ్రీనివాస్, రఘు, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని మృతి చాలా బాధాకరం



**వెంకటాపూర్, జూన్ 9, ప్రభాతవార్త :** ఇంటర్మీడియేట్ విద్యార్థినీ అకాల మృతి చాలా బాధా కరమని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, కలాం ఫౌండేషన్ కోశాధికారి గద్దం వెంకటేశ్వర్లు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని మడిపోజు రాజు కుమార్తె మడిపోజు నందిని ఇటీవల అకాల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం జరిగిన దశదిన కర్మకు హాజరై నందిని చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యు లను పరామర్శించి త ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రధానమంత్రితో ములుగులో బిజెపి సంబరాలు



**ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :** బిజెపి పార్టీకి చెందిన నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాదం కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ములుగు పట్టణంలోని జాతీయ రహదారిపై బాణా సంచాలు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. వికసిత్ భారత లక్ష్యంగా ప్రజా ఆశీర్వాదంతో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మూడోసారి ఎన్నికయ్యాడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు, రవిరెడ్డి, హేమాద్రి, గంగిశెట్టి రాజ్ కుమార్, అజ్మీర రాజేష్, ఎరువు పాపిరెడ్డి, లకావత్ రాజ్ కుమార్, సంపత్, రాకేష్; పులి ప్రవీణ్, మహేష్, పవన్, సురేష్, సిద్ధార్థ, దేవ్ సింగ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం జాతర దినం కావడంతో భక్తులు ఇతర ప్రాంతాల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి శ్రీ మల్లిఖార్జున స్వామి దర్శనానికి అధిక సంఖ్యలో వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకోని అభిషేకాలు, అర్చనలు, పట్నాలు, బోనాలు, పుట్టు వెంట్రుకలు, కోడెను కట్టుట మొదలగు మొక్కులు చెల్లించుకోని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని కోరుకోగానే కొంగ బంగారం చేసే దేవుడు ఓదెల మల్లిఖార్జున స్వామిని దేవుడని భక్తుల నమ్మకం, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఆలయ అధికారులు సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.



## మాచనపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ జాతరలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు బోనం నెత్తిన ఎత్తుకోని డప్పుచప్పుళ్ళ మధ్య మేళతాళాలతో పోతురాజుల విన్యాసాలతో, శివసత్తుల నాట్యాలతో పోచమ్మ తల్లి గుడికి చేరుకోని బోనాన్ని, నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం సభ్యులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై పరిష్కారంపై

### జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల సురేందర్ హర్షం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వ్యాయామ విద్య ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై పరిష్కారంపై జిల్లా వ్యాయామ విద్యా, ఉపాధ్యాయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలోని స్థానిక ఎంఆర్‌సిలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ సందర్భంగా జిల్లా వ్యాయామ విద్యా, ఉపాధ్యాయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల సురేందర్ మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పదోన్నతులకు మోక్షం కలగడంపై జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా పిఈటిల దీర్ఘ కాలిక సమస్యను సాధించిన రాష్ట్ర పిఈటిఎ టిఎస్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా 2017 నుంచి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అడ్డంకులు తొలగిస్తూ విద్యా శాఖ పదోన్నతులు, బదిలీలో పిఈటిల అప్‌గ్రేడేషన్ సైతం చేర్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో అప్‌గ్రేడేషన్ చేసిన 1849 స్కూల్ అసిస్టెంట్ పిజికల్ ఎడ్యూకేషన్ పోస్టులను కూడా ఈ షెడ్యూల్లో చేర్చడంపై ఆనందంగా ఉందని అన్నారు. పిఈటిల సుదీర్ఘ సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని అన్నారు. సమస్యను పరిష్కరించినటువంటి సిఎం రేవంత్ రెడ్డికి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్‌కు, స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ శ్రీదేవసేనకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బిజిగిరి షరీఫ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో 1999 - 2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఆనాడు గురువులతో క్రమశిక్షణ విధేయతతో ఉండేవారమని, గురువులు నేర్పిన బాటలోనే నడుచుకోని ఈరోజు ఇంత ఉన్నత స్థాయికి ఎదిగి ఎందరికో ఆదర్శవంతులంమయ్యామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకోని ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకోని వివిధ రంగాలలో స్థిరపడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్ రావు, రవీందర్, కాశీ విశ్వనాథ్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు కిరణ్, మోకిడి దామోదర్, శ్రీనివాస్, అరుణ, సుకన్యతో పాటు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## గోపా జిల్లా అధ్యక్షుని పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పోశాల కుమారస్వామి గత బుధవారం వృత్తి రిత్యా తాటి చెట్టుపై ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్ పోశాల కుమారస్వామి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ద్వారా ఎక్స్‌గ్రేషియా ఇప్పించి, బాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. మారేడుగొండ గౌడ సంఘం అధ్యక్షులు సిరిశెట్టి వీరేశం, కొయ్యడ బాపు గౌడ్ ఆయన వెంట ఉన్నారు.

## సామాజిక అణిచివేతను ప్రతిఘటించాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సామాజిక అణిచివేతను ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు అన్నారు. సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని సిఐటియు జిల్లా నాయకులు గోదావరిఖని సిఐటియు ఆఫీస్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీకి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో వర్గ పోరాటాన్ని ఆటంక పరుస్తున్న సామాజిక సమస్యలపై సిఐటియు పోరాడుతుందని అన్నారు. సామాజిక అణిచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా కెవిపిఎస్ రాజీలేని సమర శీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అలాంటి సామాజిక ఉద్యమ పోరాటాలను పరచవలసిన బాధ్యత కార్మిక వర్గానికి ఉందని, అందుకే సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల నుంచి 26వేల రూపాయలు, సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని సేకరించామని తెలిపారు. ఇలాంటి సంఘీభావఉద్యమాలకు కార్మిక వర్గం ఎల్లవేళలా అండగా ఉండాలని, తద్వారా వర్గ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెండె శ్రీనివాస్, ఎన్.బిక్షపతి, సహాయ కార్యదర్శి జి.జ్యోతి, నాయకులు సిపల్లి రవీందర్, రాజమౌళి, సురేష్, శ్రీనివాస్, రవి, శివ రాంరెడ్డి తదితరులున్నారు.

## కన్నుల పండుగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1994-95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమే ్మళనం పాఠశాల ఆవరణలో ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. గత చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. విజయలక్ష్మీ, రజని, పద్మ, వసంత, మంజుల, జయమ్మ తదితరులున్నారు.

## పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో రెడ్డి సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### -మార్వాడి యోమంచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### -ఇంచార్జ్ సూపరింటెండెంట్ జగదీశ్వర్

మహబూబాబాద్, ప్రభాతవార్త

పట్టణంలోని మార్వాడి బజార్‌లో యోమంచ్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు,రక్తహీనత సమయంలో బ్లడ్‌బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. రక్తదానం చేసినవారు ఎందరో ప్రాణాలను కాపాడిన వారు అవుతారన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ఈ మేరకు మార్వాడి బజార్‌లో 30మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న



వారికి రక్తం ఎంతో అవసరం అవుతుందని సేకరించిన రక్తాన్ని నిల్వచేసి అవసరమైన వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో మార్వాడి సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# హోటళ్ళకు నోటీసులు సరే..!

### -పరకాలలో పారిశుద్ధ్యం ఏదీ?

పరకాల-ప్రభాతవార్త:

పరకాల పురపాలక సంఘం పరిధిలోని హోటళ్ళు,రెస్టారెంట్లు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లకు శుక్రవారం కమిషనర్ నోటీసులు జారీ చేశారు.ముఖ్యంగా నిర్వాహకులు తమ ప్రాంతంలో పరిశుభ్రత,పారిశుద్ధ్య చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని 2019 నాటికి తెలంగాణ పురపాలక సంఘాల చట్టం ప్రకారం నోటీసులు అందించారు.ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ఈగలు రాకుండా ఫినాయిల్‌తో పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు.ఇదంతా సరే పరకాల పురపాలక వీధుల్లో సైడు కాల్వలు శుభ్రం చేసే దాఖలాలున్నాయా?ఆ డ్రైనేజీల్లో మురికి నీరు ప్రవహిస్తోందా? ఆ కాల్వల్లో బ్లీచింగ్ చల్లుతున్నారా? అంటే అది లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.పట్టణమంతా పూర్వం నిర్మించిన సైడు కాల్వలు శిథిలమైపోయి ఏ ఇంటి బురద ఆ ఇంటి వద్దనే మురికి కూపంగా సాక్షాత్కరిస్తుంటుంది.కొన్ని వీధుల్లో డ్రైనేజీలను ఏకంగా మూసివేసి కబ్జా చేసినా పురపాలకులకు కనిపించదు.ఆయా సైడు కాల్వల మురికి గుంటల్లోంచి చెత్తను తొలగించి రోడ్డుమీద వేస్తారు.వారం రోజులైనా దానిని శుభ్రం చేసే నాధుడే ఉండదు.ఆ వీధిలో నడిచేవారు ముక్కు మూసుకుని పోవాల్సిన దుస్థితి ఉంటుంది.హోటళ్ల, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వారు తడి,పొడి చెత్త వేరు చేసి ట్రాక్టర్‌లకు గానీ ఆటోలకు గానీ అందించాలని ఆదేశించారు.వారు హోటళ్ల ముందుకు వచ్చినప్పుడు చెత్త



వేయడానికి పోతే ఏనాడైనా మాకు మీ వద్ద ఉండే పదార్థాలు పార్సిల్ కట్టి ఇచ్చారా అని చెత్త మొత్తం వేయకముందే ఆపకుండా వెళ్లిపోతుంటారని పలువురు నిర్వాహకులు తెలిపారు.తినుబండారాల పట్ల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత ప్రతి నిర్వహకుడిది.అయితే పురపాలక సంఘం మాత్రం పరకాలలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం పలు ఆరోపణలకు ఆజ్యం పోస్తోంది.

## అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

### పాల్గొన్న స్థానిక కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

ప్రజలకు వైద్యసేవలు అందించే లక్ష్యంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షులు దోమల నాగేందర్ ఆధ్వర్యంలో శరత్ మాక్సీ విజన్ లేజర్ ఐ హాస్పిటల్, అపోలో ఫార్మసీ వారి ద్వారా ఆదివారం 12వ డివిజన్‌లోని డాక్టర్స్ కాలనీ-2 పరిధిలోల బూర కనకయ్య కాలనీ వీవర్స్ కాలనీ పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో ఉచిత కంటి పరీక్ష, ఉచిత బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కాలనీ వాసులకు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో సుమారు 350 మంది కంటి పరీక్షలు, షుగర్ టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితారాజు యాదవ్‌తో కలిసి అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా 192 గవర్నర్ ఆలె చిప్ప వెంకటేశ్వర్లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలయన్స్



క్లబ్ ఆఫ్ వరంగల్ ద్వారా పేదలకు వివిధ రకాల ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని ఇలాగే ఇటువంటి జనహితమైన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు తదితర సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్న అధ్యక్షులు దోమ నాగేందర్‌ను, శరత్ మాక్సి విజన్ హాస్పిటల్స్ మల్లయ్య, వారి సిబ్బందినిఅభినందించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ లీడర్స్, వైస్ గవర్నర్ పెండెం మానస, పెంట కుమార్, గజ్జెల ఓంకార్ లింగం శాస్త్రి, అడెపు రవి, బైరి నర్సయ్య, ఎండి దస్తగిరి, పరికిపండ్ల రాంబాబు, కాలనీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ రహదారికి మోక్షమెప్పుడు

### -పట్టించుకోని పాలకులు -ఇబ్బంది పడుతున్న ప్రజలు

### -ఏళ్ల తెరబడి నెరవేరని కళ

ప్రభాతవార్త- దుగ్గొండి:

రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచడం కోసం ప్రతిష్టాత్మకంగా అన్ని చోట్ల పక్కా రహదారులను నిర్మించే ప్రక్రియ చేపట్టినప్పటికి కొంత మంది అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు పక్కా రహదారులకు నోచుకోకుండా అలాగే కనిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన మండలంలోని మైసంపల్లి శివారు నుండి ఆత్మకూరు మండలం నీరుకుల్లకు వెళ్లే ప్రధాన రహదారి నాటి కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిందని ఇక్కడి ప్రజలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఈ రహదారి వెంట వెళ్లడానికి ఇరు గ్రామాల పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మైసంపల్లి సమీపంలోని రెండు చోట్ల చిన్నపాటి వంతెనను నిర్మించాల్సి ఉండగా మరోచోట లోలెవల్ కాజ్వే ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్రాంతం నర్సంపేట నియోజకవర్గంలో ఉండగా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం నీరుకుల్ల సమీపంలోని



గతంలో ఉన్న వాగుపై భారీ వంతెన నిర్మించారు. మిగతా నియోజకవర్గం పరిధిలోని వంతెనను నిర్మించకపోవడంతో ఈ రహదారి గుంతలు, బురదమయంగా మారుతుంది. ఈ దారి వెంట నడవటానికి వీలులేకుండా ఉండటంతో పాటు వాహనాలు వెళ్లాలంటే నరక యాతన పడాల్సిందే అని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై సంబంధిత అధికారులు పాలకులు దృష్టి పెట్టకపోవడంతో ఏళ్ల గడిచినా ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని వాపోయారు. ఈ రహదారి పక్కా రహదారిగా మారి ప్రజల సౌకర్యం తీరేదెప్పుడు, దీనికి మోక్షమెప్పుడని పరసర గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి పక్కా రహదారి ఏర్పాటు చేయడంతో పాటు అవసరం ఉన్న చోట వంతెన నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేటి నుండి సునీత ఫిల్లింగ్ స్టేషన్లో సిఎన్‌జి సేవలు

గణపురం, ప్రభాతవార్త



మండలంలోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్‌జి గ్యాస్ సేవలు ప్రారంభం కానున్నాయి. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి రానున్నాయి. గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేది జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించనున్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సోమవారం నుండి సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గుట్టుచప్పుడు లేకుండా గుట్కాయ స్వాహా!

### -బ్లాకులో గుట్కా - అంబర్‌లు

### -పొగాకు ఉత్పత్తులపై నిర్ధిటలేదీ?

పరకాల-ప్రభాతవార్త :

పొగాకు ఉత్పత్తులైన గుట్కా,అంబర్ లాంటి విక్రయాలపై నిషేధం విధించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.అలా ప్రకటించిందో లేదో గుట్కా,అంబర్‌ల డీలర్ విక్రేతలు తమ వద్ద ఉన్న సరుకును రహస్య ప్రదేశాలకు తరలించి వేశారు.వ్యసన పరులు వాటి కోసం గల్లీ గల్లీ తిరుగుతున్నారు.ఆ గుట్కాల డీలర్ విక్రేతలు చిల్లర వ్యాపారులు బ్లాకులో విక్రయిస్తుండడంతో వ్యసన పరులకు అధిక ధరలకు విక్రయించాల్సి వస్తోంది.రూ.10 ఉన్న గుట్కా రూ.15 అయింది.అలాగే అంబర్ ప్యాకెట్ రూ.15 ఉన్నది రూ.20కి చేరింది.కొన్ని గ్రామాల్లో,ప్రాంతాల్లో వాటికంటే కూడా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.అలాగే పాన్‌లలో వాడే జర్దా కూడా పొగాకు ఉత్పత్తియే కాబట్టి దానిని రహస్యంగా ఉంచి పాన్ బిడా కట్టి ఇస్తున్నారు.ఈ క్రమంలో పొగాకు పంట సాగుకు కూడా నిషేధం ఉంటుందేమోనని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.కొన్ని ప్రాంతాలలో రైతులకు ప్రధాన సాగు అయిన పొగాకు పంట అనేక దేశాలకు సైతం ఎగుమతి అవుతుంది.అలాంటిది పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించడం ఎంతవరకు సమంజసమనే సవాళ్ళు ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదు.గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల కంటే యువతను పెడదోవ పట్టిస్తున్న డ్రగ్స్ మహమ్మారి ఇంకా భయంకరమైంది.సంపన్నులు రేవ్ పార్టీల పేరుతో డ్రగ్స్ తీసుకుంటూ జల్సాలు చేస్తున్నారు.యథేచ్ఛగా పేదోళ్ల వ్యసనంపై గురియా? సంపన్నులు కాదా? అని గ్రామీణ ప్రాంత గుట్కా వ్యసన పరులు ప్రశ్నిస్తున్నారు.

## ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

చెన్నారావుపేట, ప్రభాతవార్త



ఉద్యమ కారులకు ఇచ్చినటు వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఈ రోజు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల కమిటీ అధ్యక్షుడు ఉప్పు నూతుల లింగమూర్తి అన్నాడు. రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు. లింగమూర్తి అధ్యక్షతన ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి గౌరవ రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసినందున ఉద్యమకారుల హామీలపై దృష్టి సారించాలని మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 250 గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు 30 వేల గౌరవ వేతనం లేదా పెన్షన్ ద్వారా ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇవ్వవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కొడగాని రాజీరు, గౌరవ అధ్యక్షులు వీరసింగ్, మండల కార్యదర్శి మెడికల్ లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారి సింగారపు సునీల్‌కుమార్, బానోతు గణేష్, నూకల ముత్తయ్య, శీలం రాజు, మైదం పోశాలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు నిల్వకుండా ప్రణాళికలు సిద్ధం చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం**

**మానసూన్ ప్రిపరేషన్ యాక్షన్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్**

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో నగరంలో వర్షపు నీరు నిల్వకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో బల్దియాకు చెందిన ఆయా సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో వివిధ పథకాల కింద అభివృద్ధి పనుల పురోగతి, వర్షాకాలంలో ముంపు నివారణకు కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై కమిషనర్ సుదీర్ఘంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. బల్దియా వ్యాప్తంగా స్మార్టు సిటీ పథకంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన కమిషనర్ ఇప్పటి వరకు ప్రారంభమై పూర్తి కాని పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు, నూతనంగా టెండర్ పూర్తయి ఇంకా ప్రారంభం కాని పనులు అందుకు గల కారణాలను ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా వాటిని ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలోముంపు నివారణకు పక్కా కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు కమిషనర్‌కు తెలియజేస్తూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే క్రమంలో నీటి ప్రవాహ స్థితి గతులు ఎలా ఉంటాయని ఒక వేళ ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలు డ్రైన్ స్థితి గతులు, నగరంఒలని ప్రధానా నాళాలు, భద్రకాళి చెరువులోకి వర్షం నీరు ఎలా చేరుతుంది. భారీ వర్షం కురిసే క్రమంలో కాలనీలు ముంపునకు గురి కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కూలకంషంగా చర్చించారు. గతంలో రూ. 158 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని, టెండర్ దశలో ఉందని కమిషనర్‌కు అధికారులు తెలిపారు. సర్‌ప్లస్ వాటర్‌ను ఏ విధంగా తొలగించాలో అందుకు తగిన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించగా టియు ఎఫ్ఐడిసిలో దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా రూ. 250 కోట్లతో ఇరిగేషన్ శాఖ ద్వారా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి ఉందని అధికారులు కమిషనర్‌కు తెలిపారు. నగరంలోని బంధం చెరువు ప్రాంతంలో ఆర్అండ్‌బి శాఖ ద్వారా గతంలో సామర్థ్యం మేరకు కల్వర్టులు నిర్మించకపోవడం వలన హన్మకొండలోని కొన్ని ప్రాంతాలు భారీ వర్షాలు కురిసే క్రమంలో జలమయం అవుతున్నాయని వాటి స్థాయి పెంచడం వల్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ ప్రాంతంలో డ్రైన్ సెక్షన్లు చిన్నగా ఉండడం వల్ల సమీప కాలనీ ప్రాంతాలు భారీ వర్షం కురిస్తే జలమయం అవుతున్నాయని ఆయా డ్రైన్లను విస్తరించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది సమన్వయంలో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కచ్చాకాలువలు తీయడం ద్వారా నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. భారీగా నీరు నిలిచే ప్రాంతాల్లో సక్షన్ జెట్ యంత్రాల ద్వారా తొలగించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చందద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఇ లు రవికుమార్, సారంగం రవి కిరణ్, ఎస్ఎఫ్ఓ దయానంద్‌పాల్గొన్నారు.

# నెక్కొండ హైస్కూల్ టీచర్‌కు ఇస్రో ఆహ్వానం

**-5రోజుల శిక్షణకు అవకాశం**

*నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త*

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పూస కిషోర్‌కి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్,ఇస్రో ఆధ్వర్యంలో 5రోజుల శిక్షణకు అవకాశం దక్కింది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో),ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఐఎస్ఆర్) సంయుక్తంగా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆన్లైన్లో ఇస్తున్న శిక్షణలో కిషోర్‌కు అవకాశం లభించింది.స్థానిక ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పని చేస్తున్న కిషోర్ హిందీ బోధనతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఇన్నోవేటివ్ ఛాలెంజెస్ తదితర కార్యక్రమాలలో కొన్నేళ్లుగా చురుకుగా పాల్గొంటూ శాస్త్ర,సాంకేతిక అంశాలపైన తన ఆసక్తిని కనబరుస్తుంటారు.ఈ క్రమంలో జూన్ 10 నుంచి 14వరకు 5రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కిషోర్‌కి చోటు దక్కింది.స్పేస్ టెక్నాలజీ దాని అనువర్తనాలు అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమం కొన సాగనుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి కిషోర్‌కి అవకాశం రావడం పట్ల పాఠశాలు ప్రధానోపాధ్యాయులు రంగారావు, సహచర పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిషోర్‌ను స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు అభినందించారు.



# బిజెపి బీసీ మంత్రం

*మొదటి పేజి తరువాయి*

అడుగులు వేస్తుంది. 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న స్థానాలు బిజెపికి రానప్పటికి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పోటిపడి 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని కమలం పార్టీ క్యాడర్‌లో జోష్ నింపింది. మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 8 గెలుచుకోగా బిజెపి 8, ఎంఐఎం 1 గెలుచుకున్న విషయం విధితమే. కాగా జనాభలో 56 శాతం ఉన్న బీసీలకు పెద్దపీట వేయాలనే లక్ష్యంతో పావులు కదుపుతుంది. అందులో భాగంగానే కేంద్రమంత్రి వర్గంలో తెలంగాణ రాష్ట్రం నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కి కేంద్రమంత్రి వర్గంలో అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. మరో అడుగులు ముందుకు వేసి తెలంగాణ రాష్ట్ర కమలం దలపతిగా ఇటీవలనే మల్కాజిగిరి నుండి ఎంపీగా గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల రాజేందర్‌కు అధ్యక్ష పదవి కట్టబెట్టనున్నట్లు బిజెపి పార్టీ వర్గాల్లో చర్చ జోరందుకుంది. కాగా గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గులాభి పార్టీకి ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకపోవడంతో పార్టీ అదిష్టానం అంతర్మథనంలో పడింది. పార్లమెంట్ ఎన్నికల ముందు కొందరు గులాభి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా మరికొందరు కమలం పార్టీలో చేరాలా అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాలా సమాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రోజు రోజుకు గులాబి పార్టీ వాడి పోతుండటంతో బిఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ నిరాశ నిస్రృహలో కొట్టు మిట్టాడుతున్నారు. మరికొందరు ద్వితీయ శ్రేణి బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికి ప్రశ్నార్ధకంగా మారడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాలని సమాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసి 2001 నుండి గులాభి పార్టీ వెంట ఉన్న ఓరుగల్లు గులాభి నేతలు ఒక్కరొక్కరు పార్టీని వీడుతుండటంతో ఓరుగల్లులో కారు పార్టీ ఖాళీ అవుతుంది. ఓరుగల్లుకు చెందిన కొందరు బిఆర్ఎస్ ముఖ్య నేతలు తెలంగాణ కాంగ్రెస్ అదిష్టానంతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరికొందరు కమలం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు చర్చ జరుగుతుంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లానే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో బహుజనులతో సత్సంబందాలు ఉన్న ఈటెల రాజేందర్ కమలం పార్టీకి అధ్యక్షుడు అయితే రాభోయే రోజుల్లో కమలం పార్టీ రెండో స్థానంలో ఉంటుందని 2028 ఎన్నికలే లక్ష్యంగా బిజెపి అదిష్టానం వ్యూహాత్మకంగానే ఈటెల రాజేందర్‌ను నియమిస్తుందన్న చర్చ ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో జోరందుకుంది. రాభోయే రోజుల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో డీకొట్టేది ఎవరో తేలాల్సి ఉంది.








# గ్రూప్-I పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలు రాసేందుకు 3,697మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా అందులో పురుషులు 2,244మంది, మహిళలు 1,453మంది ఉన్నట్లు తెలియ చేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు పురుషులు 1,806మంది ఉండగా, మహిళలు 1,143మంది ఉన్నారని, మొత్తం 2,949మంది పరీక్షలు రాయగా 79.77శాతం నమోదైనట్లు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం అధికారులతో కలెక్లర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పరీక్షలను ప్రశాంత వాతా వరణంలో సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీవో కొమురయ్య, ఇతర అధికారులుపాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సంబరాలు

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*



అధివారం నరేంద్ర దామోదర్ దాస్ మోడి మూడవసారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కన్నాయిగూడెం మండల కేంద్రంలో భారతియ జనతా పార్టి మండల శ్రేణుల అద్వర్యంలో భాణచంచా కాల్చి సంభరాలు చేసుకున్నారు.అనంతరం మాట్లాడుతు ప్రపంచంలో భారతదేశం అతి వేగంగా అభివృద్ధి చెందుతున్నా దేశం అని అధి భారతియ జనతా పార్టి తోనే సాధ్యమని అన్నారు. మండల ప్రజలు భారతియ జనతా పార్టి ని ఆధారించాలని అన్నారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో భాజపా పార్టికి సభ్యత్వాలు తీసుకొవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాడి రామరాజు, పల్లా బుచ్చయ్య,దుర్గం సమ్మక్క, తునికి శంకరయ్య ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టి కార్యకర్తలు పాల్గోన్నారు.

## డిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పుట్టినరోజు సందర్భంగా రెడ్ క్రాస్‌లో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు

*ప్రభాతవార్త-సుబేదారి:*



టిపిసిసి సోషల్ మీడియా డిపార్ట్మెంట్, వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం హన్మ కొండ సుబేదారిలో ఉన్న రెడ్ క్రాస్‌లో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, యువజన కాంగ్రెస్ నాయకుడు రంగు సుధీర్, చిన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు రావుల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం రక్తదాతలకు ఐఆర్‌సిఎస్ రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఈవి.శ్రీనివాస్ రావు సర్టిఫికెట్లను అందజేశారు

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

*పాలకుర్తి, జూన్ 9 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ చెన్నూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జత్వత ఎంపీపీఎస్ చెన్నూరు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బడి ఈడు పిల్లలు అందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు పాఠశాలలకు కల్పిస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఐఎఫ్‌పీబీ టీవీల ద్వారా బోధన జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్స్, ఉచిత నోట్‌బుక్స్, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్స్ మొదలైనవి ప్రభుత్వం కల్పిస్తుందని, దాత గంట రవీందర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కళింగరావు, నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాజర్ బాలల హక్కుల సంఘం ఏపీసీ చైర్‌పర్సన్ చింతకాయల శోభ, సభ్యులు మాజీ ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులు, వార్డెన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, శ్యాం సుందర్‌రావు, కవిత, శ్రీనివాస్, సాహె సుల్తానా, తల్లిదండ్రులు అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంఎస్, ఆశ వర్కర్లు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

*జనగామ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా మెరుగు దేవరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అలాగే సెక్రటరీగా యాంసాని కృష్ణ, ట్రెజరర్‌గా దోర్నాల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, సెక్రటరీలు, కోశాధికారులు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు రామోజీకి ఘనంగా నివాళి

*రఘునాథపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :*

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, అక్షర యోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. ఆదివారం మండల కేంద్రంలోని అండర్‌పాస్ వద్ద జరిగిన సంతాప కార్యక్రమం రఘునాథపల్లి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండల పాత్రికేయులు నల్లబ్యాడ్జీలు ధరించి రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండునిముషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు సాయిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ మండల నాయకుడు మహ్మద్ జహంగీర్, ప్రెస్‌క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కందుల అనిల్‌కుమార్, కోశాధికారి కొన్నె సతీష్, మేకల రవీందర్, మహ్మద్ దస్తగిరి, సుంకరి శ్రీనివాస్, నాసగోని శ్రీనివాస్,మోదుగు శ్రీనివాస్, బొల్లం రంజిత్, రాసమల్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.




## అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి

**- సీజనల్ వ్యాదుల నివారణకు జాగ్రత్తలే ప్రధానం**

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*



ప్రజలకు కావాల్సిన అన్నిరకాల మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని, సీజనల్ వ్యాదుల నివారణకు జాగ్రత్తలే ప్రధానమని, ప్రజలు ఆందోళన చెందకుండా అవగాహన పెంచుకోవాలని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ అన్నారు. ఆయన ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాదుల నివారణకు జాగ్రత్తలే ప్రధానమని, ప్రజలు ఆందోళనపడకుండా అవగాహన పెంచుకోవాలన్నారు. ఇప్పటికి మూడు మలేరియా కేసులు నమోదయ్యాయని, పినపాక మండలం నుంచి మలేరియా కేసులు వచ్చాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చున న్నారు. ఆస్పత్రిలో 9మంది డాక్టర్లు ఉన్నారని, ఆరుగురు ఎంబీబీఎస్ డాక్టర్లు, ముగ్గురు స్పెషలిస్ట్‌లు అందుబాటులో ఉన్నారన్నారు. అత్యవసరమైన మందులు అవసరమైతే బయటి నుంచి తీసుకువస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతిరోజు 250 నుంచి 300ల వరకు ఔట్‌పేషెట్లు వస్తున్నారని అన్నారు. పాముకాటు, కుక్కకాటుకు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతినెల 50వరకు ప్రసవాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఒక జనరేటర్ అవసరముందని అన్నారు. అంబులెన్స్‌కు డ్రైవర్ అవసరం కూడా ఉందన్నారు. ప్రజలు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జ్వరం, దగ్గు, విరోచనాలు, నీరసం, వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి రావాలన్నారు. అన్నిరకాల వైద్యపరీక్షలను ఆస్పత్రిలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*

మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ నందు 2011-12 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 13ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేధికపై కలుసుకొని పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఏకష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పటేల్, చారీ, నాగభూషణ్, రాంరెడ్డి, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*

మణుగూరు పట్టణంలో బీజేపీ, జనసేన, టీడీపీ, ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఎన్డీఏ కూటమితో నరేంద్రమోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన నేపథ్యంలో ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, బోగ చందర్‌రావు, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరావు, రమణయ్య, లింగంపల్లి రమేష్‌తో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- జీడీపీ జాయతీ కార్యదర్శి సోడే వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :*

పినపాక ఏజెన్సీలోని కాచనపల్లిలో అటవీశాఖ అధికారులు తవ్వుతున్న కందకాలను వెంటనే నిలుపుదల చేయాలని, ఆదివాసీలను హక్కులకు దూరంచేసే అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని గోండ్వానా దండకారణ్య పార్టీ(జీడీపీ) జాతీయ కార్యదర్శి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సోడే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలు పోడు వ్యవసాయం చేస్తున్న భూములలో ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కందకాలు తవ్వుతున్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలను అమలుచేస్తూ వారి అభిప్రాయాలను గౌరవిస్తూ ముందుకెళ్లాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొందరు అటవీశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఎప్పటినుంచో పోడు చేసుకుంటున్న భూముల్లో కందకాలు తవ్వించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో జీడీపీ రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు, వజ్జా సురేష్, సోడె రవికుమార్, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## రామోజీరావుకు ఘనంగా నివాళులు

*జనగామ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :*



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ ఆర్‌టీసీ చౌరస్తాలో సంతాప కార్యక్రమంలో జనగామ పాత్రికేయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండునిముషాలు మౌనంపాటించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లాకేంద్రంలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ప్రొ.కోదండరాం పరామర్శ

*తరిగొప్పుల, జూన్ 9 ప్రభాతవార్త :*



మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన జాయింట్ యాక్షన్ కమిటీ లీడర్ బైరి రమేష్ తండ్రి మరణించగా సమాచారం అందుకున్న జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆదివారం మధ్యాహ్నం గ్రామానికి చేరుకొని పోచయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*రఘునాథపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :*

మండలంలోని బానాజీపేట గ్రామానికి చెందిన చెరుకు గౌరయ్య ఇటీవల మరణించగా సమాచారం అందుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదివారం గ్రామానికి చేరుకుని గౌరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. కార్యక్రమంలో రఘునాథపల్లి మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, జనగామ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, మాజీ డైరెక్టర్ కొడిదేటి శంకర్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, గైని శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు చాట్ల శ్రీను, చెరుకు భిక్షపతి, చెరుకు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ ఫలితాలలో సత్తా చాటిన ఆర్టీసీ డ్రైవర్ కుమారుడు

*నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త*



ఆదివారం వెలువడిన జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ నూనావత్ కిషన్ కుమారుడు మహేష్ ఆల్ ఇండియా లెవల్‌లో 395 ర్యాంకుతో తన సత్తా చాటినట్టు అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఏఎన్‌టియూసీ/ ఎస్‌డబ్ల్యూయూ నర్సంపేట డిపో నాయకుడు గొలనకొండ వేణు ఆదివారం మీడియాకు తెలిపారు. రేపు జరగబోయే కౌన్సిలింగ్‌లో హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి)లో ఖచ్చితంగా సీటు రాబోతుందని మహేష్ ఎంతో సంతోషంతో తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ నర్సంపేట మండలం భోజ్యా నాయక్ తండాకు చెందిన వాడు. మహేష్ చిన్నతనం నుండి ఎంతో పట్టుదలతో చదివేవాడు. తన తండ్రి కిషన్ ఆర్టీసీ డ్రైవర్ కావడంతో ఉద్యోగరీత్యా నర్సంపేట పట్టణంలోనే స్థిరపడినారు. హైదరాబాద్‌లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూనే నిరంతరం ఎంతో కష్టపడుతూ ఆల్ ఇండియా ఎస్టీలో 395 ర్యాంకు సాధించి అందర్ని ఆశ్చర్యానికి గురి చేశారు. డ్రైవర్ కిషన్ ప్రధమ కుమారుడు లోకేష్ ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ సందర్భంగా మహేష్‌ను గ్రామస్తులతో పాటు ఆర్టీసీ నర్సంపేట డిపో ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## మార్కండేయ కాలనీ మహిళా పొదుపు సంఘాం ప్రారంభం

*నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త*



మార్కండేయ కాలనీ మహిళా పొదుపు సంఘమును ఆదివారం మార్కండేయ కాలనీ గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమయ నిబంధనలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నే సుభాష్, కోశాధికారి కూరపాటి మాణిక్యరావు, ఆడెపు కొమ్మాలు, గొల్లపల్లి మల్లేశం, కుసుమ కుమారస్వామితో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలి

*నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త*

ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చినా హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల స్థలం ఇవ్వాలన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చే విధంగా పెన్షన్ ఇవ్వాలన్నారు. ఉద్యమ కారులను గుర్తించి ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అమరవీరుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యమ కారులను గుర్తించి బస్‌పాస్‌లు, వివిధ సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, మండల ఉప అధ్యక్షులు మదాసు యాకయ్యా, జిల్లా ఉప అధ్యక్షురాలు అల్లి ఉమ, శాడ సరిత, మండల ఉప అధ్యక్షురాలు శాడా అనిత, పరిపాటి ఇంద్రసేనా రెడ్డి, బండారి సారయ్యా, ముడుసు కొమ్మలు, మేండే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త*



మండలంలోని జల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి ఆటో యూనియన్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. చెన్నారావుపేట ఆటో యూనియన్ సభ్యుడైన సింగారపు ప్రవీణ్, ప్రదీప్ తండ్రి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి ఆటో యూనియన్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రపు బిక్షపతి, ఉపాధ్యక్షుడు వైనాల రాజేష్, క్యాషియర్ కందిక శేఖర్, గౌరవ అద్యక్షులు బండారి సత్యం, సలహాదారు వంగలప్ల రాజు, సభ్యులు మల్లయ్య, సుంకరి రాంప్రసాద్, నరేష్, వల్ల ఉప్పయ్య, శివ, ప్రశాంత్, భాస్కర్, చిరంజీవి పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో మహిళా కూలి మృతి

*నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త*



అనుమానస్పద స్థితిలో ఓ మహిళా కూలి మృతిచెందిన సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా ఉదయగిరి గ్రామానికి చెందిన ఎండి మీరా-అరఫత్‌అలీ అనే వలుస కూలీలు నెక్కొండ గ్రామానికి చెందిన తురుక వెంకటేశ్వర్లు అనే సుతారి మేస్త్రీ వద్ద కూలి పని చేస్తుండేవారు. ఈ క్రమంలో వరు రాత్రి భోజనం పూర్తయిన తర్వాత సుతారి బిల్డింగ్‌పై నిండించే క్రమంలో భార్యభర్తలు గొడవపడ్డారు. దీంతో తోటి కూలీలు వారిని వారించి గొడవపడద్దని సర్దిచెప్పి వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉదయం సుతారి భార్య తురక లక్ష్మీదేవి వారిని నిద్రలేపడానికి బిల్డింగ్‌పైకి రాగా ఎండిమీరా(45) మృతిచెంది ఉంది. తన భర్త అయిన అరఫత్‌అలీ ఆ ప్రదేశంలో కనిపించకుండా పోయాడు. మృతురాలి శరీంపై ఎలాంటి గాయాలు లేవు. ఇట్టి విషయం తాపి మేస్త్రీ అయిన తురక వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. మహేందర్ తెలిపారు.



## మిత్రుడికి సహచరుల ఆర్థిక సహాయం

*చిట్యాల, జూన్ 9, ప్రభాతవార్త*

మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన ఐలాపురం రవీంద్ర చారి కూతురు వైష్ణవి (16) లుకేమియా వ్యాధితో ఇటీవల మృతి చెందింది. రవీంద్ర చారినీ ఆర్థికంగా ఆదుకునేందుకు సహచరులు (1998-99) బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థులు ఉపక్రమించారు. ఈ మేరకు ఆదివారం రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సహచర మిత్రులు ముద్దుల రాజిరెడ్డి, జినుకల సతీష్, గడ్డి రాజేందర్, తిరునహరి రణధీర్, అజ్మీర శ్రీనివాస్, మహేందర్, బొల్ల సతీష్, విజేందర్, గొడుగు విజేందర్, గుజ్జుల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## చెన్నారావుపేటలో బిజెపి శ్రేణుల స్వీట్ల పంపిణి

*చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో బిజెపి శ్రేణులు ఆదివారం రాత్రి స్వీట్ల పంపిణి చేశారు. హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా నరేంద్రమోడి ప్రమాణస్వీకారం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు చెన్నారావుపేటలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్వీట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దామెరుప్పుల రాజశేఖర్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, హంస రామకృష్ణ, బిజెవైఎం ప్రెసిడెంట్ నవీన్, ఎర్ర రాజు, దామెరుప్పుల శ్రీనివాస్, రంజీత్, సాంబరాజు, లక్ష్మీనారాయణ, మురహరి విజయ్, చంద్రమౌళి, ఉప్పలయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

*పాలకుర్తి, జూన్ 9 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కామ్రేడ్ మామిండ్ల ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసర వస్తులను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ముత్తినేని వెంకటేష్‌కి ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు మామిండ్ల శోభన్, మామిండ్ల రమేష్‌రాజా, ట్రస్టు ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా ఆరుద్రోత్సవం

*పాలకుర్తి, జూన్ 9 ప్రభా తవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అంగరంగ వైభవంగా ఆరుద్రోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. శనివారం రాత్రి మేళతాళ ాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా 108లీటర్ల ఆవుపాలతో రుద్రాభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేషనీ రాజనములు, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేపట్టినట్లు ఆలయ అర్చకులు తెలియచేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ

## గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న చిన్నారులకు మంత్రి పొంగులేటి అభినందన



**ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నటరాజ నృత్య కళానికేతన్ 48వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో తమ నృత్య ప్రదర్శనలు చేసిన సందర్భంగా పలువురు చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల్లో కూడా ప్రాచీన కళలకు ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఇతరదేశాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా కూచిపూడి, భరతనాట్యం, కథక్ తదితర కళలలో మంచి ప్రాచుర్యం పొంది జాతీయ, అంతర్ జాతీయ రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని చెప్పారు. నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు మాస్టార్ ఎస్.మాధవరావు 48 సంవత్సరాలుగా వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని మాధవరావుకు సూచించారు. పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా ఉన్న భరతనాట్యం, కథక్ తదితర అంశాలపై నేటితరం చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు ఎస్.మాధవరావు, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యోగినాటి తదితరులు పాల్గొన్నారు.



## జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు

**ఖమ్మం విద్యావిభాగం, జులై 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేంద్ర విద్యాశాఖ వారు ఎన్‌టిఏ వారి ఆధ్వర్యంలో నిర్వహించే జెఈఈ అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్ ప్రవేశ అర్హత పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఉన్నతశ్రేణి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26న నిర్వహించి జూన్ 9న ఫలితాలు ప్రకటించడం జరిగిందన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కేటగిరీల వారిగా ఉత్తమ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. తమ విద్యార్థి వి.జశ్వంత్ 94 ఆలిండియా కేటగిరి ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. ఏ.గోపిచంద్ 161 ఆలిండియా కేటగిరి ర్యాంకు, కె.మనోహర్ చౌహాన్ 337 ఆలిండియా కేటగిరి ర్యాంకు, డి.సంతోష్ 433 ఆలిండియా కేటగిరి ర్యాంకు, ఎన్.తపస్వి 873 కేటగిరి ర్యాంకు, బి.శరన్‌మేఘ 878 కేటగిరి ర్యాంకు, బి.హైందవీరాథోడ్ 888 కేటగిరి ర్యాంకు, వి.విష్ణుతేజ 1134 కేటిగిరి ర్యాంకు, ఎమ్.దీరజ్‌కుమార్ 1721 కేటగిరి ర్యాంకు, టి.స్పందన 1237 కేటగిరి ర్యాంకు, బి.పావనలక్ష్మి 1244 కేటగిరి ర్యాంకులు సాధించగా 2వ కేటగిరిలో ఎమ్.బైపిసి విద్యార్థి ఏ.జిఘ్నేష్, కృష్ణప్రసాద్ 2876 ఆలిండియా ర్యాంకు, జి.రాజ్‌వర్ధన్ 4589 ఆలిండియా ర్యాంకు, ఎన్.అనీష్8180 ఆలిండియా ర్యాంకు, ఎమ్.లోకేష్‌సాయి 4024 ర్యాంకు, టి.అభినవ్ 16963 ఆలిండియా ర్యాంకు సాధించడం జరిగిందని వారు వివరించారు. ఆదివారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.



## అభివృద్ధి పనులకుప్రతిపాదనలు తయారుచేయాలి

### - మణుగూరు ప్రజాభవన్‌లో అధికారులతో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :** పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనుల కోసం కొత్తగా ప్రతిపాదనలు తయారుచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ప్రజాభవన్(ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పీఆర్, ఆర్అండ్‌బీ, ఐటీడీఏ, ఇరిగేషన్ అధికారులతో పాటు మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక ఏజెన్సీ అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్నిశాఖల అధికారులు అభివృద్ధి కోసం కొత్తగా ప్రతిపాదనలు సిద్ధంచేసి అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వశాఖల ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, జూన్ 9 - ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అబునదల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొత్తగూడెం, పాల్వంచలోఇన 21 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# కూనంనేని సమక్షంలో సీపీఐలో చేరిన కౌన్సిలర్లు



### - ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం
### - నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలుపుతా
### - పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలకోసం పనిచేయండి
### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:** కొత్తగూడెం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సేమక్షంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 19, 12 వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మీ, బండి నరసింహారావుతో పాటు మరో వంద కుటుంబాలు ఆదివారం సీపీఐ పార్టీలో చేరారు. వీరికి కూనంనేని ఎర్రకండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్న వర్గాల ప్రజలకు సీపీఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుంటుందని, సీపీఐ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతుందని హామీఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ మొదటి నుంచి కార్మిక, కర్షక వర్గాల సమస్యలు తీర్చడంలో ముందుంటుందని చెప్పారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేనిని మున్సిపల్ కౌన్సిలర్లు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాస్, దుర్గారాసవి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, ఫహీం, వార్డు కౌన్సిలర్లు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, విజయ్, దుర్గ, లగడపాటి రమేష్, రమణ మూర్తి, క్రిష్టఫర్, గోపీకృష్ణ, ప్రభాకర్, ఎరకాల రామారావు, రమేష్, గుత్తుల శ్రీనివాస్, మూడెత్తుల శ్రీను పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కృష్ణవేణి విజయదుందుబీ

**ఖమ్మం విద్యావిభాగం, జులై 6, ప్రభాతవార్త:**



నగరంలో జెఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయఢంకా మ్రోగించారు. జెఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన కళాశాల విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ లోను తమ ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన బి.నితిన్ 714, సాయికిరణ్ 885, పి.రోహిత్‌కుమార్ 961, బి.చరణ్ 1029, ఎమ్.మోహిత్ నాయక్ 1279, బి.అఖిల్ 1338, ఎస్.ప్రియదర్శిని 2574, జి.కార్తిక్ 2630, ఎమ్.ఆనంద్‌కుమార్ 2782, ఎమ్.శశాంక్ 3265, ఎమ్.జీవని 4851, ఎమ్.ఉజ్వల, మానస 6600, పి.నవదీప్ 6607 విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర్‌రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్ అభినందించారు.

## విజయవంతమైన జేసిజే మోడల్ టెస్ట్

**ఖమ్మంలీగల్, జులై 9, ప్రభాతవార్త:**



ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్‌ఇండియా లాయర్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి అభ్యర్థులకు మోడల్ టెస్ట్‌ను ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ టెస్ట్‌కు ఐలు కేంద్ర కమిటి మెంబర్ ఎడునూతల శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కమిటి కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కమిటి అధ్యక్షులు నల్లమల నవీన్, చైతన్య కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలు నాయకులు జక్కంపూడి నాగేశ్వరరావు, తన్నీరు పాపయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజిపై విచారణ జరపాలి

కురవి,జూన్9,ప్రభాతవార్త



నీట్ ప్రశ్నపత్రం లీకేజిపై సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేపట్టాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్.టి.ఏ నిర్వహించిన నీట్ రాతపరీక్ష అనేక అనుమానాలున్నాయని తెలిపారు. ఫలితాల్లో అవకతవకలు జరిగాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. 720/720 మార్కులు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. అదేవిధంగా ఒకే పరీక్ష కేంద్రంలోని ఒకే రూమ్‌లో 8మందికి పూర్తి మార్కులు రావడం, గ్రేస్ మార్కులు కేటాయించిన తీరుపట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోని మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మనోజ్‌కుమార్, జైపాల్, ప్రకాష్, మహేందర్, వంశీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు వేశారు.. మోరి మరిచారు

### -ఇటీవల కురిసిన వర్షాలకు కుంగిన రోడ్డు

బయ్యారం,జూన్9,ప్రభాతవార్త



తినడానికి అన్ని ఉన్నా అరాయించుకునే శక్తి లేదన్నట్టుగా ఉంది మండల కేంద్రంలోని కాకతీయ నగర్ పరిస్థితి. కల్వర్ట్ నిర్మాణం చేయకుండా రోడ్డు వేయడంతో అటువైపు వేళ్లాలంటే దారిలేకుండా ఉపయోగం లేని సిసిరోడ్డుగా మిగిలిపోయింది. ఓట్లు ఉన్నప్పుడే మేము గుర్తోస్తామని సదరు కాలనీవాసులు వాపోతున్నారు. కొన్ని నెలల క్రితం సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాగా వీది మద్యలో పెద్దకాలువపై మోరీ కట్టడం మరిచారు. ఫలితంగా వర్షం కురిస్తే చాలు ఆ గుంటపై పోసిన మట్టి అంతా వర్షపు నీటికి కొట్టుకపోయి ఆ రోడ్డు గుండా వెళ్లాలంటే స్థానికులు భయపడుతున్నారు. రోడ్డు వేసే సమయంలో కల్వర్టు నిర్మాణం కూడా చేపడితే ఈరోజు మాకు కష్టాలు వచ్చేవి కావు అని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను సిసిరోడ్డు వేయించిన కాంట్రాక్టర్ గాని, సంబందిత అధికారులు గాని పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. మరోపక్క అదే కాకతీయ నగర్‌లోని మరో వీదిలో తూతూ మంత్రంగా రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించే రోడ్డు కాంట్రాక్టర్లు కమీషన్ కోసమా లేక ప్రజా శ్రేయస్సు కోసమా అనేది స్థానికుల మనో వేదన. ఇప్పటికైనా స్పందించి మోరీ సమస్యతో పాటు పగుళ్లు ఏర్పడిన రోడ్డు పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని కాలనివాసులు కోరుతున్నారు.

## పార్థివ దేహానికి నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే

ఇనుగుర్తి, జూన్ 09, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు కొడకండ్ల రాంరెడ్డి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఆదివారం పార్థివ దేహానికి కాంగ్రేస్ పార్టీ కుండువా కప్పి నివాళ్ళర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,గంజి శ్రీనివాస్‌రెడ్డి,దేవులపల్లి వెంకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.



## సమస్యలకు నిలయాలు పంచాయతీలు

### పట్టింపులేని ప్రత్యేక అధికారులు

ఇనుగుర్తి, జూన్ 09, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం,పరిశుభ్రత కరువై మురికి కూపాల్ల మారుతున్నాయి.ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం నిర్వాహణ గాలికొదిలేయటంతో గ్రామాలు అద్వానంగా మారుతున్నాయి.దీనితో గ్రామాల్లో చెత్తనిండిన మురిగి కాలువలు ఉండటంతో దోమలు,పందులు,కుక్కలకు నిలయాలుగా మారి ప్రజల ఆర్యోగాలను దెబ్బతీసే పరిస్థితులు గ్రామల్లో నెలకొంటున్నాయి.సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం బాద్యతలు అప్పగించింది,కానీ అధికారులకు ఉన్న వివిద పనుల వత్తిడి నేపద్యంలో పారిశుద్ద్యంపై దృష్టి ఉంచలేకపోతున్నారు.ఈ క్రమంలో పోన్లు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ప్రజల్లోనుండి వినిపిస్తునాయి,కాగ మండలంలోని కోమటిపల్లి గ్రామ పరిధ కోక్య తండాలో మూడు నెలలుగా పారిశుద్ద్య పనులు చేపట్టకపోవడంతో గ్రామమంతా దుర్వాసన వస్తుందని,దీనితో ప్రజలు రోగాల బారిపడే పరిస్దితి దాపురించిందని తండావాసులు లకావత్ యాకన్నతోపాటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే అధికారులు స్పందించి పారిశుద్ద్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

## గౌడ సంక్షేమ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

ఇనుగుర్తి, జూన్ 09, ప్రభాతవార్త

కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఎన్నికను ఏకగ్రీవంగా మండల కేంద్రంలోని వద్దిరాజు నారాయణస్వామి స్మారక పార్కులో ఆదివారం ఎన్నుకున్నారు.కాగ కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం గ్రామశాఖ అధ్యక్షులుగా కూడగంటి మదుగౌడ్,ప్రధాన కార్యదర్శిగా గండి అశోక్‌గౌడ్, ఉపాద్యక్షులుగా కందుకూరి చిన్న శ్రీను,కందుకూరి కార్తీక్,గండు అజయ్, గడ్డం శ్రీకాంత్,బండారి మధు,కోశాధికారిగా వేముల శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శులుగా పాల సంపత్,కూటికంటి వీరన్న,మదు,గండి సతీష్,బుర్ర సందీఫ్,కూటికంటి కిరణ్‌లను ఏకగ్రీడంగా ఎన్నుకున్నారు.

## మల్హార్ లో సైబర్ కలకలం

### -చరవానికి లింకుతో వల

### -ఓపెన్ చేయడంతో డబ్బులు మాయం

మల్హార్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల లో ఆదివారం ఒక్కసారిగా సైబర్ కలకలం రేగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ బోర్డు నుండి కాల్ చేస్తున్నామంటూ నమ్మ బలికిన సైబర్ నేరస్తుడు మీకు 37 వేల రూపాయలు వచ్చాయని మీ మొబైల్ కు లింకు వచ్చిందని ఓపెన్ చేస్తే మీ అకౌంట్లో యాడ్ అవుతాయని నమ్మించిన మోసగాడు, అభం శుభం తెలియని బాధితురాలు మోసగాని మాటలు విని లింక్ ఓపెన్ చేయడంతో తన అకౌంట్లో నుండి 22 వేల రూపాయల విత్ డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. దీనిపై బాధితురాలు మోసగాన్ని ప్రశ్నించగా తిరిగి మీ నెంబర్ కు డబ్బులు పంపిస్తామని కానీ మీ నెంబర్‌కు రావడంలేదని వేరే మీ స్నేహితుల నెంబర్ చెప్పాలని అడిగాడు దీంతో తన స్నేహితురాలు సెల్ నెంబర్ చెప్పిన సదరు బాధితురాలు ఆమె అకౌంట్లో నుండి కూడా 14000 రూపాయలు విత్ డ్రా అవడంతో మోసపోయామని గమనించిన బాధితురాలు బోరున విలపించారు. దీనిపై సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఏదేమైనా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ నుండి జాగ్రత్త వహించాలని, మోసపూరిత యాప్లను లింకులను ఓపెన్ చేయవద్దు అని పోలీసులు సూచిస్తున్నారు.


## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, జూన్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2004-2005 బ్యాచికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు వందమంది విద్యార్థులు పాఠశాలల్లో కలిసి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మరణించిన, ఉపాధ్యాయులను మరిగించుకొని, మౌనం పటించారు. అనంతరం చదువులు నేర్పిన ఉపాధ్యాయులను చదువులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణ అంతా పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

మరిపెడ,జూన్9,ప్రభాతవార్త



మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి దావారి వసంత అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని బాలవికాస భవనంలో మహిళలకు రుతుస్రావంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నెలసరి సమయంలో మెనుస్ట్రువల్ కప్‌లను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పాడ్స్ ఉపయోగించడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. మహిళలకు మెన్స్‌కప్‌లను ఉపయోగించడం వలన చాలా ఉపయోగాలున్నాయని అప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. అనంతరం 120మందికి మెన్స్‌వెల్‌కప్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర, జుజ్జూరి ఉపేంద్ర, డొనికెన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఉపేందర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్9,ప్రభాతవార్త



అనేక నెలలుగా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించట్లేదని వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక పంచాయతీల్లో గత 11నెలలుగా వేతనాలు అందని పరిస్థితి ఉందని దీనివలన కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని లేనియెడల ఈ నెల 15న ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు మోయినుద్దిన్, లతిఫ్, వెంకన్న, యాకయ్య, జానిమియా, చంద్రకళ, ఎల్లమ్మ, సురేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## 11నెలలు గడిసినా రెమ్యూనరేషన్‌కు మొక్షం లేదు : డిటిఎఫ్

నెల్లికుదురు, జూన్ 10, ప్రభాతవార్త

11నెలలు గడిసినా ఆర్పిలకు రావల్సిన రెమ్యూనరేషన్‌కు మొక్షం లేదని,అధికారులు ప్రత్యేక చొరువ తీసుకుని వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు మండల రాజు డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...గత సంవత్సరం జూలై నెలలో ప్రభుత్వ సెకండరీ గ్రెడ్ ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ ఇవ్వడానికి అర్పిలుగా వ్యవహరించిన ఉపాధ్యాయులకు వెంటనే సంబందిత బిల్లులకు వారివారి అకౌంట్లలో వేస్తామని చెప్పి నేటికి చెల్లించకపోవడం ధారుణమన్నారు.ఇప్పటికై జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి వెంటనే చెల్లించాలని,లేనిచో జిల్లా కలెక్టర్‌కు డిటిఎఫ్ పక్షాన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి భోనగిరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మునిసిపాలిటీగా మధిర

మధిర ఉజ్వల భవిష్యత్ మనందరి బాధ్యత

రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మధిరరూరల్-ప్రభాతవార్త

మధిర మునిసిపాలిటీని అభివృద్ధిలో ఓ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు, స్థానిక నేతలు సమిష్టిగా కృషిచేయాలని డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంజిల్లా మధిరలోని తమ క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ అధికారులు, పాలకవర్గం, అఖిలపక్ష నేతలతో కలిసి మధిర మునిసిపాలిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రస్తుతం ఉన్న సమస్యలపై భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు మధిర అభివృద్ధిని చూసేందుకు వచ్చేలా అంతా కృషి చేయాలని కోరారు. మధిర పట్టణానికి ఉజ్వల భవిష్యత్ ఉందని, అది మనందరి బాధ్యత, అభివృద్ధిని భారంగా భావించే వారిని వదిలించుకొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. కోడ్ ముగిసిన వెంటనే ఒక్కరోజు కూడా వృథా కాకూడదనే ఉద్దేశ్యంతో మధిర పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పాలన, అభివృద్ధి రెండింటిని గాడిలో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, మధిరకు పెద్ద ఎత్తున నిధులు వస్తాయన్న ఆశతో ప్రజలు ఉన్నారని, కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా రాజకీయ పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకుగానూ రూ.128కోట్లు కేటాయిస్తూ ఇప్పటికే జీవో విడుదలైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. విద్యా, వైద్యం, శానిటేషన్, తాగునీరు, విద్యుత్ ఇలా ఏ విషయంలోనైనా మధిర పట్టణంలో ఇబ్బంది ఉండదన్న భరోసా కల్పించాలన్నారు. అధికారుల పనితీరుపై ప్రతినెలా సమీక్ష చేస్తానని, నిర్లక్ష్యంగా ఉంటే వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మునిసిపాలిటీలో వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలుచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కౌన్సిలర్లు, పలుశాఖల అధికారులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. అనంతరం మధిరలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించి వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# మాది ప్రజా ప్రభుత్వం.. పైరవీలకు తావులేదు..

తిరుమలాయపాలెం పర్యటనలో మంత్రి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త:

మాది ప్రజాప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవిన్యూ,గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో ప్రభుత్వ పథకాలు పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం, రమణతండా, బీసరాజుపల్లి, వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీరాతండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్‌సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్‌తండా, చంద్రుతండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కలతండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజక వర్గంలో అర్హులైన వారందరికి ఇళ్ల స్థలం,ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. రెవిన్యూ అధికా రులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఎంపిపి వైస్ ఎంపిపి జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రశాంతంగా గ్రూప్-I పరీక్షలు



ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆర్జెసి కళాశాల క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్,సెయింట్ జోసఫ్ హైస్కూల్ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వెస్ట్ హైస్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్ష సెంటర్‌లో హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసే విధంగా సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షకు మొత్తం 18403 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 13855 మంది విద్యార్థులు హాజరుకాగా, 75.28శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైద్రాబాద్ నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జెనిస్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గారావు, ప్రవీణ్‌కుమార్, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్‌ను అందించారు.



# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన గాయని మాలతి నాయుడు

32గంటలపాటు సుదీర్ఘగాన లహరి

ఖమ్మం కల్చరల్, జూన్ 9, ప్రభాతవార్త:

ఖమ్మంకు చెందిన గాయకురాలు వంజ మాలతి నాయుడు 32గంటలసుదీర్ఘగానాలహరి నిర్వహించి జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించింది. 32గంటలపాటు 32 మంది గాయకులతో సుదీర్ఘగానాలహరి భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించి ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లావుడియా జీవన్‌లాల్ స్వర మధురిమ కల్చరల్ ఈవెంట్స్ అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్ ఖమ్మంతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి గాయని గాయకులు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా కో-ఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ కో-ఆర్డినేటర్, 30 గంటల నాన్‌స్టాప్ సింగర్ ఇంటర్నేషనల్ రికార్డ్ హోల్డర్ డా.నాగశ్రీ, తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్, ఖమ్మం యద్ల శ్రీనివాసరావు,నాగబత్తిని రవి, జుజ్జు వెంకటేశ్వర్లు, ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ పోటీలు

-లోకల్ టాలెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్

విజేతగా దేవరపల్లి, రన్నర్‌గా చర్ల సీసీప జట్టు

చర్ల ప్రభాతవార్త:



స్థానిక క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు వారం రోజులుగా గడికోట క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ముగిసాయి. ఫైనల్ మ్యాచ్ దేవరపల్లి చర్ల సీసీప జట్ల మధ్య ఆదివారం జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదటిగా బ్యాటింగ్ చేసిన దేవరపల్లి టీం 8 ఓవర్లు ముగిసే సమయానికి 62 పరుగులు చేసింది. 63 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన చర్ల సిసిప జట్టు కేవలం 36 బంతులకే ఆలౌట్ అయింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన జగదీష్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ టోర్నీలో విన్నర్స్‌కి షీల్డ్ తోపాటు రూ.15వేలు నగదును, రన్నర్స్‌కి రూ.8వేలు షీల్డ్‌ను అందజేసారు. టోర్నీలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఫెయిర్ ప్లే అవార్డు దేవరపల్లి టీమ్ గెలుచుకుంది. వీరికి షీల్డ్ తోపాటు 1000 నగదును అందించారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా పాలెం నవీన్ నిలవగా బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా శివ, బెస్ట్ బౌలర్‌గా ప్రణయ్ నిలిచారు. క్రీడా పోటీల విజయవంతానికి ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ మనీని కొత్తపల్లి రామాంజనేయులు శెట్టి రాజా, ఈర్నీ గీతా కృష్ణమోహన్‌లు అందజేశారు. బహుమతి ప్రధానోత్సవానికి కొత్తపల్లి రామాంజనేయులు కోసరాజు రాజా, కమిటీ సభ్యులు శ్రీకాంత్, పారుక్, కోప్లీ, లోమిత్, ప్రవీణ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ I పరీక్ష

**హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**

పరీక్షకు 78.69 శాతం మంది హాజరు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టర్ గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న అరుణోదయ డిగ్రీ కాలేజీ, కాకతీయ మహిళా కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వడ్డేపల్లిలను సందర్శించి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లోని అధికారులతో మాట్లాడుతూ.. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షకు 22,665 మంది అభ్యర్థుకలు గాను 17,834 అంటే 78.69 శాతం మంది అభ్యర్థులు



హాజరయ్యారు. జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## స్వర్ణగిరి దేవాలయానికిపోటెత్తిన భక్త జనం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు క్యూ లైన్‌లో నిలబడి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అటు ఉప్పల్ నుండి, ఇటు గుట్ట నుండి బస్సులు నడపడంతో రద్దీ మరింత పెరిగినట్లు సమాచారం. ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ విపరీతమైన ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు భక్తులు తెలిపారు.

## పత్రికారంగానికి రామోజీ సేవలు మరువలేనివి

**వెంకటాపురం(నూగూరు),జూన్09,ప్రభాతవార్త:**



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరనీలోటని అయన సేవలను గుర్తు చేసుకుంటూ ఆదివారం నాడు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అద్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి దేశవ్యాప్త కీర్తి రావాడానికి ఎంతో కృషి చేశారు అని నిత్యకృషి వలుడు నేటితరానికి అయన జీవితం స్పూర్తిదాయకం అతి సామాన్య కుటుంబంలో జన్మించి అంచెలు అంచెలుగా వివిద రంగాల్లో ఎదిగిన తీరు నేటి వ్యాపారరంగంలో ఉన్నవారికి దిక్సూచి అన్నారు. ఈకార్యక్రమంలో పాత్రికేయులు బాచినేని ప్రవీణ్, సద్దనపు నర్సింహాచారి, రాజేంద్రప్రసాద్, శేరు రాంబాబు, కలకోట సంతోష్‌కుమార్, రాంబాబు, అనిల్, చంటి, శ్యామ్‌సుందర్, వికాస్, అశోక్, గణేష్, ముత్యాలరావు, రాజు, వినయకరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీర్సాముండా వర్ధంతి

**వెంకటాపురం(నూగూరు),జూన్09,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని స్దానిక అర్‌అండ్‌బి అతిది నివాసం అవరణలో ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక అద్వర్యంలో ఆదివారంనాడు భీర్సా ముండా వర్దంతి పురష్కరించుకోని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అదివాసీల అస్దిత్వం కోసం పోరాడిన మన్యం వీరుడు అని బ్రిటిష్ సైన్యాన్ని సైతం వణికించి పోరాటస్పూర్తిని చూపిన వ్యక్తిత్వం కలవాడు అని నేటి యువతరం అయన పోరాటస్పూర్తిని తీసుకోని వారి హక్కుల అమలుకై పోరాడాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో అదివాసీ ఐక్యవేదిక నాయకులు పూనెం రామచందర్‌రావు, చింత సోమరాజు, పూనెం మునేశ్వరావు, వాసం కుమార్, తాటి అశోక్, కుర్సం శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ఉద్యమకారుల ఫోరం సమావేశం

**ఉద్యమకారులకు పెన్షన్ చెల్లించాలి**

**ఉద్యమకారుల సంక్షేమ బోర్డు వేయాలి**

**ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు**

**మురహరి బిక్షపతి, సీనియర్ ఉద్యమకారుడు మోహన్ రావు**

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో సీనియర్ ఉద్యమ కారుడు జలగం మాహన్ రావు అధ్యక్షతన ములుగు జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్, మిగతా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యమకారులను గుర్తించుటకు ప్రత్యేక కమిటీని వేయాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను



వెంటనే నెరవేర్చాలని, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉద్యమకారులు గరిగె రఘు, బైకాని ఓదెలు, గడ్డమీది భాస్కర్, బత్తుల రాణి, మేడుదుల వెంకన్న, దర్శనాల సంజీవ, కడారి తిరుపతి, కొండ రమేష్, బానోతు గోపి చందు, కొండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ ములుగు పోలీస్

**ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలో పోలీసులు ఇసుక మాఫియా పై కొరడా ఝులిపిస్తున్నారు. ఇన్ని రోజులు ఇసుక మాఫియా ఆడింది ఆటు పాడిందే పాటగా ఉండేది. ఇటీవల వార్త పత్రికలో వస్తున్న వార్త కథనాలపై పోలీసులు స్పందించారు. ఎన్నడు లేని విధంగా ఇసుకను లారీలలో ఓవర్ లోడుతో , అలాగే విత్ అవుట్ వే బిల్లులతో తీసుకుపోతున్న లారీలను అదుపులోకి తీసుకొని కేసులు చేయడం వారి నిబద్ధతతకు అద్దం పడుతుంది. ఇసుక లారీల ఓవర్ లోడు కారణంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాజేడు వెంకటాపురం నుండి ములుగు జిల్లా కేంద్రం వరకు రోడ్డు లోతైన గాడేలు పడి ధ్వంసమై ప్రమాదభరితంగా మారింది. కొన్ని చోట్ల బీటీ రోడ్డు ధ్వంసమైంది. లారీల ఓవర్ లోడ్, ఓవర్ స్పీడు కారణంగా ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. ఇవన్నీ విషయాలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా శభారీస్ ఆదేశాలు జారీ చేశారు. ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఇసుక లారీలపై చర్యలకు ఉపక్రమించారు. ప్రధానంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పస్రా సిఐ శంకర్, సిసిఎస్ సిఐ జంగాలపల్లి గట్టమ్మ వద్ద మాటువేశారు. ములుగు పోలీసులు రాత్రిపూట స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక లోడుతో వెళ్తున్న లారీలను అదుపులోకి తీసుకొని కాంటా వేసి అధిక లోడు ఉన్న లారీలపై కేసులు నమోదు చేస్తున్నారు. ములుగు జిల్లా పస్రా సర్కిల్ పరిధిలోని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బందితో రికార్డు స్థాయిలో 9 లారీలను అదుపులోకి తీసుకొని వెరిఫై చేయగా 4 లారీలు వే బిల్లులు, ప్రాపర్ వేయిట్ ఉండగా వాటిని పంపించారు. మిగతా 5 లారీలు మాత్రం ఓవర్ లోడుతో ఉండగా లారీలపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. అలాగే పస్రా సిఐ శంకర్ లారీలను అదుపులోకి తీసుకొని ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 4 లారీలను అదుపులోకి తీసుకొని కేసులు




నమోదు చేశారు. జంగాలపల్లి ఎర్రిగట్టమ్మ వద్ద సిసిఎస్ సిఐ శ్రీనివాస్ గత రెండు రోజులుగా వే బిల్లు లేని లారీలను సుమారు 600 లారీలను అదుపులోకి తీసుకొని పేపర్‌లు పరిశీలించారు. ఇసుక లారీల ఓవర్ లోడ్, విత్ అవుట్ వే బిల్లుల వ్యవహారం పై పోలీసులు చేపట్టిన చర్యలను ములుగు జిల్లా ప్రజలు హర్షిస్తున్నారు.

## బ్యాంక్‌లోను ఇప్పిస్తామని రైతులను బురిడి కొట్టించిన కేటుగాడు

**బయ్యారం,జూన్9,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన ఓ యువకుడు కష్టపడకుండా రైతుల నిరక్ష్యరాస్యతను ఆసరాగా చేసుకొని వారికి బ్యాంకుల్లో క్రాప్‌లోన్లు, ముద్రా లోన్లు ఇప్పిస్తానని నమ్మబలికి జిల్లాలోని పలు మండలాల్లోని రైతులను నమ్మించి పలువురి కిరాణా షాపుల యజమానుల నుండి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.50వేల నుండి లక్ష వరకు వసూలు చేశాడు. రైతుల నుండి వ్యవసాయ భూముల పట్టాపాస్‌పుస్తకాలు తీసుకొని సదరు కేటుగాడు బ్యాంకు లోను ఇప్పించకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. మండలకేంద్రంతో పాటు బాలాజిపేట, గౌరారం, జిల్లాలోని మొండికుంట గ్రామాల్లో పలువురి రైతుల వద్ద పెద్దఎత్తున నగదు, భూమి పట్టాలు తీసుకొని ఉడాయించినట్లు సమాచారం. సదరు వ్యక్తి కోసం రైతులు వెతుకులాట ప్రారంభించినట్లు సమాచారం.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**-జిల్లా వ్యాప్తంగా 74.47 శాతం నమోదు**

**-4473 మంది అభ్యర్థులకు 3331 మంది హాజరు**

**-1142 మంది గైర్హాజరు**

*గణపురం, జూన్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా జరుగుతున్న పరీక్షను గణపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి లేకపోవడంతో కలెక్టర్ సెల్‌ఫోన్ ను తన వాహనంలో ఉంచి కేంద్రంలోకి వెళ్లారు. గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థులు, సిబ్బంది హాజరు గురించి ముఖ్య పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్లను బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ కార్డుతో సరిచూసిన తదుపరి అభ్యర్థులను మెయిన్ గేట్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోనికి అనుమతించడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రం లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సదుపాయాలను పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ చేశామని అన్నారు. పరీక్ష సమయం ముగిసేంత



వరకు అభ్యర్థులు బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 74.47 శాతం జరిగినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 3331 మంది హాజరయ్యారని, 1142 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు సకాలంలో తరలించామని, ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ భద్రత,పటిష్ఠ ఎస్కార్ట్‌తో తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం పరీక్ష నిర్వహణకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్ష ముగిసినట్లు ఆయన తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించామి ఆయన పేర్కొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు గట్టి బందోబస్తు

**-పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ప్రత్యేక వాహనాల ఏర్పాటు**

**-ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదు**

**-ప్రశాంతంగా ముగిసిన పరీక్ష**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జూన్9,ప్రభాతవార్త*

జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 100మీటర్ల దూరం వరకు 144సెక్షన్ అమలుచేయడం జరిగిందన్నారు. దీంతో జిల్లాల ఎక్కడ కూడా ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరుగలేదని తద్వారార పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. పోలీస్‌శాఖ తరుపున అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేకంగా పాత బజార్‌లో ఒకటి, కొత్త బజార్‌లో ఒక వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. దీంతో అభ్యర్థులతో పాటు వారివారి



తల్లిదండ్రులు జిల్లా ఎస్పికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బందోబస్తులో పాల్గొన్న పోలీస్ అధికారులను ఎస్పి అభినందించారు. ఎస్పి వెంట డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవేందర్, ఎస్సైలు తదితరులు ఉన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ పీ.ప్రావీణ్య

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్‌లోని హంటర్ రోడ్డులోని గ్రీన్‌వుడ్ పాఠశాల, ఫాదర్‌కొలంబో



ఇన్స్టిట్యూట్ ఆఫన మెడికల్ సైన్సెస్, బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వాహణ తీరును పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరును పరీక్షా కేంద్రంలోని సీసీటీవీల పనితీరు చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రంలో ఉన్న మౌళిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని, ఇన్విజిలేటర్లకు సూచించారు. 144 సెక్షన్ అమలును, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట చీఫ్‌సూపరిండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సభ్యులు తదితరులు ఉన్నారు.

## కేంద్ర కేబినెట్‌లో కిషన్‌రెడ్డి బండి సంజయ్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

కేంద్ర ప్రభుత్వం కేబినేట్‌లో రాష్ట్రం నుండి ఇద్దరికి ఆహ్వానం అందినట్లు



తెలిసింది. సికింద్రాబాద్ ఎంపి కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కి పిఎంవో కార్యాలయం నుండి ఆహ్వానం అందగా రాష్ట్రం నుండి మరో ఇద్దరికి డికే అరుణ, ఈటల రాజేందర్‌కు కూడా అవకాశం రావచ్చునని సమాచారం.

## తీన్మార్ మల్లన్న గెలుపుతో సంబురాలు

*నర్సింహులపేట, జూన్ 9, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపర్చిన ఖమ్మం..వరంగల్..నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపొందటంతో మండలంలోని లోక్యతండ శివారు మామోజీ తండాలో తీన్మార్ మల్లన్నన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులు విజయ్ మాట్లాడుతూ....తీన్మార్ మల్లన్న ఎదుర్కోలేక ఎంతోమంది మల్లన్నపై అవాక్కులు,ఎన్నో విమర్శలు చేసినా పట్టభద్రులు తిప్పికొట్టడంతో విమర్శలు చేసిన వారి నోర్లు మూయించారన్నారు.గెలుపుకోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## మినీ గురుకులంలో ధరఖాస్తుల ఆహ్వానం

*మరిపెడ,ప్రభాతవార్త*

మండలపరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం(బాలికల)లో 2024-25 విద్యా సంవత్సరానికి ధరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని వి.రాజ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఒకటవ తరగతి ఆంగ్ల మాద్యమంలో ప్రవేశాలకు 6సంవత్సరాల వయసు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఒకటవ తరగతిలో 30సీట్లు, 2నుండి 5వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎంపికైన విద్యార్థినిలకు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, బెడ్‌షీట్స్, దుస్తులు, నోట్‌బుక్స్ తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 10నుండి 18వ తేదీ లోపు ఆసక్తి కలిగిన వారు నేరుగా మినీ గురుకులానికి వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇంచార్జ్ హెచ్.ఎం సెల్.నెంబర్ 9381153893ని సంప్రదించాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

మొదటి పేజీ తరువాయి



జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కు మార్‌సింగ్ తెలిపారు. జిల్లాలో 12 సెంటర్లలో నిర్వహించిన పరీక్షలకు బయోమెట్రిక్ ద్వారా ఎలాంటి సమ స్యలు లేకుండా నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 4412మంది అభ్యర్థులకు గాను 3377మంది అభ్యర్థులు హాజర య్యారన్నారు. ఎలాంటి అవాంచ నీయ సంఘటనలో చోటుచేసుకోకుండా పరీక్ష నిర్వహించిన సంబందిత అధికారులను అభినందించారు.

## ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభ మవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్ల మెంట్ నియోజకవర్గాల ఎన్నికల నిర్వ హణలో భాగంగా ఎన్నికల కోడ్ ఉండటం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కా లికంగా నిలిపివేయడం జరి గిందని, ఎన్నికలు పూర్తయినందున ప్రభుత్వం ఎన్నికల కోడ్ తొల గించడంతో ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్రమం (గ్రీవెన్స్‌డే) నిర్వ హించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తులు అందించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

## నిరుపేద మహిళకు నేత్ర యూత్ సాయం

*గూడూరు, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అనా రోగ్యంతో భాధపడుతున్న నిరుపేద ఆదివాసీ మహిళ పొడుగు సోమక్కకు అదే గ్రామానికి చెందిన నేత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరోమారు ఆర్థికసాయమందించారు. వైద్య చికిత్స పొందుతున్న సోమక్కను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన నేత్ర యూత్ తొలుత గత నెల 9న రూ. 10వేలు ఆర్థికసాయమందించింది. ఇప్పటి వరకు ఆమెకు వైద్య చికిత్స కొనసాగుతున్న క్రమంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం మరోమారు రూ.15 వేలు అసోసియేషన్ సభ్యులు భాధిత మహిళకు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఏ పేద కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకోవడానికి తమ అసోసియేషన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బుడిగె సతీష్‌గౌడ్, భూపతి శ్రీను, మెరెడ్డి సుమన్, బొల్లి సారయ్య, దోసపాటి మహేష్, కారింగుల శ్రీను, నరేష్, కార్తిక్, క్రాంతి, సురేష్, లోకేష్, గణేష్, అనిల్, ప్రశాంత్, బత్తుల రామన్న, మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, కుమారస్వామి, యాకాచారి, హరికృష్ణ, అలీ, రమేష్, ప్రభాకర్, మునేందర్ పాల్గొన్నారు.